జోడో అభియాన్ సమీక్షా సమావేశం

నవతెలంగాణ -భువనగిరిరూరల్



భువనగిరి శివారులోని రాయగిరి దీప్తి హోటల్ లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడారు. ఈ నెల 26న జరిగే హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో ప్రతీ ఒక్క కార్యకర్త తమ వార్డులోని సమస్యలపై ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ తంగెళ్లపల్లి రవికుమార్ ,పట్టణ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ, ఆదినారాయణ, సోమయ్య ,కౌన్సిలర్లు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

గురువారం 19 జనవరి 2023

కంటి వెలుగు ఏర్పాట్లు పరిశీలన

నవతెలంగాణ-అడ్డగూడూర్

మండలంలోని కొండం పేట గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాట్లను బుధవారం డీఈఎంఓ మధు సుధాకర్ రెడ్డి , ఎంపీడీవో చంద్రమౌళి, మండల వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. మండల వైద్య అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కొండం పేట గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమానికి కావాల్సిన పూర్తి ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. మండలంలోని 17 గ్రామపంచాయతీలలో కంటి సమస్యలతో ఉన్న ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరాలను సందర్శించి కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ ప్రేమలత, వైద్య సిబ్బంది, సిహెచ్ఓ శోభారాణి, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేపట్టాలి

- గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి
- ముఖ్య కార్యకర్తల సమావేశంలో జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ



గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ఉద్యమాలు చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. బుధవారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో నియోజవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యలతో సతమతమవుతున్నారని వాటి పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలను సమీకరించి ఉద్యమాల ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ఒత్తిడి తీసుకురావాలన్నారు. ప్రజా ఉద్యమాలతోనే గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం అవుతుందని చెప్పారు. కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సైనికులుగా పనిచేసే ప్రజా సంఘాలను ఏర్పాటు చేసి పార్టీని ప్రతిష్టపరచాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు ఎప్పటికప్పుడు వివరిస్తూ చైతన్య పరచాలని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు మోడీ ప్రభుత్వం దారా దత్తం చేస్తుందని, సంపదలను కొందరి చేతిలోకి వెళ్లేందుకు విధానాలు అవలంబిస్తున్నాడని విమర్శించారు. నిత్యాసర ధరలను విపరీతంగా పెంచి సామాన్యులు బతకలేని పరిస్థితి తీసుకొచ్చాడని, అనేక వ్యతిరేక చట్టాలు అమలు చేస్తూ సంక్షేమానికి తూట్లు పొడుస్తున్నాడన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రజల మధ్య మత విద్వేషాలు సృష్టిస్తూ రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. మత రంగుతో వచ్చేవారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అలాంటి వారికి రాష్ట్రంలో చోటుకు అవకాశం ఇవ్వకూడదని చెప్పారు. ప్రజల్లో చైతన్యం వచ్చినప్పుడే ఇలాంటి పార్టీలను బుద్ధి చెప్పవచ్చని దానికోసం కార్యకర్తలు శక్తి వంచన లేకుండా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు మూడవత్ రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, ఆయూబ్, తిరుపతి రామ్మూర్తి, శశిధర్ రెడ్డి, కందుకూరి రమేష్, పిల్లుట్ల సైదులు, రొంది శ్రీనివాస్, దయానంద, వాడపల్లి రమేష్, లక్ష్మి నారాయణ, మాధవ రెడ్డి, దేశిరం నాయక్, పీ.రామ్మూర్తి, వెంకటొరెడ్డి, ఖాజా మొయినోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

దళిత ఉపాధ్యాయునిపై దాడి చేసిన మతోన్మాదులను శిక్షించాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-నల్లగొండ



దళిత టీచర్ మల్లికార్జున పై దాడి చేసిన మతోన్మాదుల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా కోటగిరి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో పనిచేస్తున్న టీచర్ మల్లికార్జున్‌ను కులం పేరుతో దూషిస్తూ బలవంతంగా దేవుని గుడికి తీసుకెళ్లి బొట్టుపెట్టి అతన్ని అవమానపరుస్తూ గ్రామ వీధుల్లో ఊరేగించి అనాగరిక చర్యకు పాల్పడిన ఆర్ఎస్ఎస్, బీజేపీ మతోన్మాద దుండగుల దుశ్చర్యలను సీఐటీయూ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మతోన్మాదులు నాలుగు నెలల క్రితం మల్లికార్జున్ టీచర్ దగ్గర వినాయక చవితి చందా కోసం వచ్చినప్పుడు ఇవ్వలేనని అన్నాడనే అక్కస్తో ఈ ఘోరానికి పాల్పడారని ఆరోపించారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి సాధించినప్పటికీ మనిషిని మనిషిగా చూడలేని దుర్మార్గపు స్థితి నేడు బీజేపీ పాలనలో సర్వసాధారణమైందని తెలిపారు. సామాజిక న్యాయం, దళితుల ఆత్మగౌరవం రక్షించాల్సిన బాధ్యత కార్మిక వర్గం పై ఉందని సామాజిక పోరాటాలకు సిఐటియు అండగా ఉంటూ వారి ఉద్యమాల్లో మమేకం అవుతామని చెప్పారు. అందులో భాగంగానే దళిత టీచర్ మల్లికార్జున పై దాడిని ఖండిస్తూ తెలంగాణలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఆటలు సాగనివ్వమని మతోన్మాదులకు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, సలివోలు సైదాచారి, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి జక్కల రవికుమార్, పట్టణ కార్యదర్శి పెరిక కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, దర్శనం ఎల్లమ్మ, బొప్పని శ్రీనివాస్, లింగమ్మ, తీగల ఎల్లమ్మ, కందికట్టే వెంకన్న ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



'హామీలు అమలు చేయని కేసీఆర్'

నవతెలంగాణ- ఆలేరురూరల్

సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్‌గా మార్చి దేశాన్ని ఏలుదామనుకోవడం సరైంది కాదని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,చేవెళ్ల మాజీ పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు.బుధవారం ఆలేరు మండలం సారాజిపేట గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ ఇస్తానన్న మాట ఏమైందని ప్రశ్నించారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా సీఎం కేసీఆర్ చేశాడని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేని కేసీఆర్ దేశాన్ని ఎలా అభివృద్ధి చేస్తాడని ఎద్దేవా చేశారు .ఆలేరు మండలంలోని కరెంటు కోత తీర్చిన ఘనత మాజీ ఉపముఖ్యమంత్రి వెంకట రంగారెడ్డికే దక్కిందన్నారు. రంగారెడ్డి పేరు మీద రంగారెడ్డి జిల్లా నామకరణం చేయడం ఎంతో గొప్ప అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అశోక్ ,మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు ,వర్కింగ్ ప్రెసిడెంట్ విద్యాసాగర్, ఎంపీటీసీ బత్తుల నరేందర్ రెడ్డి ,,గ్రామ శాఖ అధ్యక్షుడు కంతి నాగరాజు ,మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు మధు, నాయకులు ఉప్పలయ్య, శ్రీపాల్ రెడ్డి, శంకరయ్య ,సురేష్ ,కిష్టయ్య, నర్సింలు, ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు రాక ఆగిపోయిన రైతు వేదిక నిర్మాణ పనులు

- చేసిన పనులకు రావలసిన బిల్లు రూ.6 లక్షల70వేలు
- మరో మూడు లక్షలయితే పనులు పూర్తి
- కొత్తలూరులో ఆగిన రైతు వేదిక నిర్మాణ పనులు

నవతెలంగాణ-పెద్దవూర



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతువేదికల నిర్మాణం పనులు పెద్దవూర మండలంలో మందకొడిగా సాగుతున్నాయి. జిల్లా కలెక్టర్ నుంచి అధికార యంత్రాంగమంతా సకాలంలో పూర్తి చేయాలని నెత్తినోరు కొట్టుకున్నా పనులు మాత్రం ముందుకు సాగటంలేదు. 2021 దసరా నాటికే పూర్తి కావాల్సి ఉంది. గడువు తీరినా.. పనులు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి. మండలం కొత్తలూరు, పెద్దవూర, చలకుర్తి, పర్వేదుల, పులిచర్ల గ్రామాల్లో రైతువేధికల కోసం ఒక్కొక్క రైతు వేదికకు 21 లక్షలు చొప్పున ప్రభుత్వం మంజూరు చేసింది. ఐదు రైతు వేధికల్లో నాలుగు పూర్తయ్యాయి. కానీ కొత్తలూరు గ్రామంలో నిర్మాణం అవుతున్న రైతు వేదిక పనులు పూర్తి కాలేదు. బిల్లులు రాక పోవడంతో సర్పంచ్ నానా అవస్థలు పడుతున్నారు. రైతు వేదిక చుట్టూ ప్లాస్టింగ్, మరుగు దొడ్లలో బేసిన్ ఏర్పాట్లు, కరెంటు వంటి మరో మూడు లక్షల పనులు మిగిలి ఉన్నాయి. నిర్మాణ పనులు, విద్యుత్తు వంటి పనులు బిల్లులు రాక ఆగిపోయాయని సర్పంచ్ నులక శోభ రమణారెడ్డి తెలిపారు.

బిల్లులు రాక పనులు ఆగిపోయాయి

రామకృష్ణ (పెద్దవూర, పీఆర్ఏఈ)

మొత్తం రైతు వేదికకు 21 లక్షలు మంజూరు కాగా అందులో ఇప్పటి వరకు జరిగిన పనులకు గాను రావలసిన రూ.6,70,000 లు బిల్లులు ఆగిపోయాయి. మరో మూడు లక్షలు అయితే పనులు పూర్తయితాయి. మొత్తం 9,70,000 లు బిల్లులు ఆగిపోయాయి. అవి వస్తేనే కాంట్రాక్టర్ పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

విద్య, వైద్య రంగానికి నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రానున్న కేంద్ర బడ్జెట్‌లో విద్య, వైద్య రంగానికి అధిక నిధులు కేటాయించాలని బుధవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు. కేంద్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి 10 శాతం, వైద్య రంగానికి ఆరు శాతం నిధులు కేటాయించాలని హుజూర్‌నగర్ పౌర స్పందన వేదిక జిల్లా కార్యదర్శి, న్యాయవాది సుంకరి క్రాంతికుమార్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో ఈ రెండు రంగాలకు అధిక నిధులు కేటాయించాలన్నారు. ఈ రంగాల త్వరితగతిన అభివృద్ధి సాధించినట్లయితే దేశ పురోగతి ఎంతో ముందంజలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, సత్యనారాయణ, మాధవరెడ్డి, రవికుమార్, రవి, అంజయ్య, జుట్టుకొండ సత్యనారాయణ, శ్రీనివాస్, బట్టుపల్లి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండల పరిధిలోని అమరవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలే గోపయ్య భార్య జయమ్మ బుధవారం అకస్మికంగా మృతి చెందారు. ఆమె మృతదేహానికి కోదాడ మాజీ శాసనసభ్యురాలు పద్మావతిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అదే గ్రామంలో ఇటీవల కాలంలో మృతిచెందిన మాజీ డిస్టిబ్యూటరీ కమిటీ చైర్మెన్ ఉస్తెల సైదిరెడ్డి తల్లి రాములమ్మ మృతిచెందినందున ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో ఇద్దరు కాంగ్రెస్ నాయకులు మృతిచెందటం పట్ల ఆమె సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చక్కెర వీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు నిజాముద్దిన్, మాజీ సర్పంచ్ ఉస్తెల గుర్వారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు వీరనాగిరెడ్డి, బచ్చలకూరి మట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ర్యాంకు పట్ల హర్షం

నవతెలంగాణ-కోదాడరూరల్



డిప్లమా ఇన్కోఆపరేటివ్ మేనేజ్మెంట్ అండ్ కంప్యూటర్ అప్లికేషన్స్ శిక్షణలో భాగంగా నిర్వహించిన పరీక్ష ఫలితాల్లో మండల పరిధిలోని చిమిర్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో విధులు నిర్వహిస్తున్న జాల ఉమ రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా బుధవారం సంఘ అధ్యక్షులు ముత్తవరపు రమేష్, సహకార అధికారులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నాబార్డు గైడ్ లైన్స్ ప్రకారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి ఈ శిక్షణ పొందాల్సి ఉందని, అందులో భాగంగా తాను 5నెలలు శిక్షణకు హాజరైనట్లు ఆమె తెలిపారు. శిక్షణ అనంతరం నిర్వహించిన పరీక్షలకు మొత్తం 68మంది ఉద్యోగులు హాజరయ్యారని, 800 మార్కులకు గానూ తాను 656 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ హైద్రాబాద్ మేనేజింగ్ డైరెక్టర్ బీ. అరుణ, ఈఓ శ్రీవల్లి, ప్రిన్సిపాల్ భూక్యా వెంకన్న, కోర్సు కోఆర్డినేటర్లు వై.రాజేందర్‌రెడ్డి, పీ.నాగమణి, స్పెషలాడర్ డిప్యూటీ రిజిస్ట్రార్లు డీ.రమాదేవి, ఆర్.సంగీత, ఆర్. సురేఖారాణి, రవికాంత్లు తనను అభినందిచారు.

గ్రామీణ ప్రాంత దేవాలయాల అభివృద్ధికి కృషి

- కత్రం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీకాంత్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

గ్రామీణ ప్రాంతాలలో దేవాలయాల అభివృద్ధికి కత్రం చారిటబుల్ ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తుందని కత్రం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలోని కంఠమహేశ్వర స్వామి దేవాలయానికి ఇచ్చిన హామీ మేరకు 65 వేల రూపాయలను అందజేశారు. అదేవిధంగా దేవాలయం నిర్మాణంలో భాగంగా వినియోగించే గ్రానైట్‌కే అయ్యే ఖర్చు సుమారు రూ.50 వేల వరకు శ్రీకాంత్ రెడ్డి సోదరుడు కత్రం కిరణ్‌రెడ్డి సమకూర్చునున్నట్లు తెలిపారు. సుమారు లక్షకుపైగా ఖర్చును అందించేందుకు సిద్ధమైన కత్రం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీకాంత్‌రెడ్డిని, కిరణ్ రెడ్డిని గౌడ సంఘం నాయకులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-పెన్ పహాడ్



మండల పరిధిలోని మహమ్మదాపురంలో గ్రామంలో గత ఏడాది మరణించిన గుండు వెంకన్న జ్ఞాపకార్థం గ్రామంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో గెలుపొందిన విజేతలకు బీఆర్ఎస్ మండల నాయకులు కొండేటి సుధాకర్ బహుమతులు ప్రధానం చేశారు. నడిగూడెం, వల్లభాపురం, గణపవరం, మహమ్మదాపురం వరుసగా 15, 12, 10, 8 వేలు గెలుపొందినట్లు ఆర్గనైజర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండు సంపత్, కొండేటి వీరబాబు, కొంచెం మురళి, ఖమ్మంపాటి సందీపు, గుండు నరేష్, పాల్గొన్నారు.

ఎర్ర జెండా ముద్దు బిడ్డ కాంతారెడ్డి

నవతెలంగాణ-మునగాల

మునగాల పరగణా ప్రజల చరిత్ర అనేక త్యాగాలతో నిండివుంది. ఈ గడ్డకు ఒక ప్రత్యేక విశిష్టత వుంది. జమిందారీ వ్యతిరేక పోరాటంలోనూ బ్రిటన్ ప్రభుత్వానికి, ఆ తరువాత కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో పరగణాలోని ప్రతి గ్రామానికీ ప్రత్యేక చరిత్ర వుందని చెప్పవచ్చు. పరగణా చుట్టూ నిజాం సంస్థానం వున్నందున నిజాం నవాబులకు వ్యతిరేకంగా జరిగిన విరోచిత పోరాటంలో మునగాల ప్ర జలు చివరి వరకు బాగస్వాముల య్యారు.అలాంటి చరిత్ర కలిగిన గ డ్డ కు సిపిఐ(ఎం) సీనియర్ నాయ కులు ఎర్ర జండా ముద్దు బిడ్డ ఉప్పుల కాంతారెడ్డి తుదిశ్వాస విడిచే వరకు ఎర్ర జండా అజేయంగా నిలిపారు.పేదల హక్కుల కోసం తుది దాక శ్రమించారు. ఆయన మరణం కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)కు తీరనిలోటనే చెప్పవచ్చు.ఆయన గత కొంత కా లంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈ నెల 9న మరణించారు. మునగాల గ్రామానికి చెందిన వుప్పుల వెంకయ్య, శీతమ్మలకు కాంతారెడ్డి మొదటి సంతానం. మధ్యత రగతి రైతు కుటుంబంలో ఆయన జన్మించారు. జగన్నా ధపురంలో కామ్రేడ్ కేశబోయిన ముత్తయ్య రాజకీయ పాఠశాలలో విద్యను అభ్యసించారు.విద్యార్థి దశ నుంచే వామ పక్ష భావాలు కలిగిన కాంతారెడ్డి అదే సమయంలో కమ్యూనిస్టు పార్టీలో చేరారు.కార్యకర్త స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఎదిగారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా మార్క్సిస్టు ముఖ్య నాయకుల్లో కాంతారెడ్డి ఒకరని చెప్పవచ్చు. క్రమశిక్షణ కలిగిన కమ్యూనీష్టు గా ప్రజలతో మమేకమై పనిచేశారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం, కార్మికులు కష్ట జీవుల హక్కుల కోసం పోరాడారు. ఏడు దశాబ్దాల పాటు పార్టీ ప్రజా సంఘాల బలోపేతానికి ఆ యన ఎనలేని కృషి చేశా రు.ము ఖ్యంగా హుజూర్ నగర్ కోదాడ నియోజక వర్గాలతో పాటు మున గాల పరగణాలో పార్టీ పురోభి వృద్ధి కోసం అవిశ్రాంతం గా శ్రమించారు. అనేక ప్రజా ఉద్యమాలకు నాయక త్వం వహించి పలువురికి మార్గ ద ర్శకులుగా నిలిచారు. ప్రత్యేకంగా మునగాల మండలంలో సీపీఐ (ఎం) నాయకుల పై దాడులు దారుణ హ త్యలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి ఉద్యమాలు నిర్వహించారు. అనేక రకాల ఆటు పోట్లను తట్టు కుని నేటికీ వరకు కూడా మండలంలో పార్టీని అజేయంగా నిలిపారు. సుదీర్ఘ కాలం ఉమ్మడి నల్లగొండ జి ల్లా పార్టీ జిల్లా కమిటీ సభ్యులుగా రాష్ట్ర రైతు సంఘం నాయకులు గా పనిచేశారు.నాటి పార్టీ రాష్ట్ర నాయకులు మోటూరు హనుమంత రావు, మాకినేని బసవపున్నయ్య, భీమిరెడ్డి నర్సింహారెడ్డి మల్లు వెంకట నర్సింహా రెడ్డి, మల్లు స్వరాజ్యం, నర్రా రా రాఘవ రెడ్డి వంటి ముఖ్య నాయకు ల సలహాల తో పార్టీ కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు సేవలందిం చారు.ఇంకా మిర్యాల గూడ మాజీ ఎమ్మెల్యే అరిబండి లక్ష్మీ నారాయణ, మేదరమెట్ల సీతారామయ్య, కొణిజేటి నారాయణ, వంటి నాయకు ల తో కలిసి హుజూర్ నగర్ పార్టీ డివిజన్ కమిటీ సభ్యులుగా తద నంతరం కోదాడ డివిజన్ పార్టీ కార్యదర్శిగా పనిచేశారు.గ్రామ గ్రామాన పార్టీ గ్రామ శాఖలను ఏర్పా టు చేశారు. రైతు వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కృషి చేశారు. కూలీ రేట్ల పెంపు కోసం వ్యవసా య కార్మికుల ను ఐక్యం చేసి ఆందో ళన నిర్వహించారు. మునగాల నడిగూడెం మండలాల్లో బంచరాయి పోరంబోకు దేవాలయ భూము ల్లో ఎర్ర జెండాలను పాతి పేదలకు భూములు పంచారు. మండల పరిషత్‌కు జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో గ్రామ గ్రా మాన పార్టీ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారాలు నిర్వహించారు. మునగాలలో వరుస గా మొదటి మూడు పర్యాయాలు మండల పరిషత్ అధ్యక్షులు గా సిపిఐఎం అభ్యర్థులను గెలిపించారు. అదే సమయంలో జడ్పీటీసీ గా అభ్యర్ధిని గెలిపించి మండలంలో పార్టీ సత్తా నిరూపిం చారు.1981లో రాష్ట్ర రైతు సంఘం మహాసభలను మునగాలలో అజేయంగా నిర్వహించి పలువురు ప్రశంసలు అందుకున్నారు.1970 నుంచి 81వరకు మునగాల గ్రామ సర్పంచి గా పని చేశారు. అదే సమయం లో మునగాల ఎస్సీల ఇంటి స్థలాల కోసం 16ఎక రాల భూమిని ప్రభు త్వం నుంచి మంజూరు చేయించారు. గ్రామంలో వందలాది మందికి పాడి గేదెలను ఇప్పించారు.25 సంవత్సరాల పాటు మునగాల సింగల్ విండో చైర్మెన్‌గా పనిచేసి సంఘ పురోభివృద్ధికి పాటుపడ్డారు. సంఘ పరధిలోని రైతాంగానికి సల్పకాలిక దీర్ఘకాలిక రుణాలను అందించారు. 1972లో నవ భారత్ లిఫ్టు ఇరిగేషన్ ఎల్ 33 ఎత్తిపోతల పథకం మం జూరు కోసం అవిశ్రాంతంగా శ్రమించి నిర్మాణం పూర్తి చేయించారు. నాటి నుంచి నేటి వరకు సుమారు 50 సంవత్సరాల పాటు మునగాల లిఫ్టు చైర్మెన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఎత్తిపోతలను సమర్థవంతంగా ని ర్వహించి రైతుల మన్ననలు పొందారు. నైజాం నవాబుకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అటు తరువాత జరిగిన జమిందారీ వ్యతిరేక పోరాటంలో మునగాల పరగణాలో 33 మంది అమరులైయ్యారు. వీ రి మరణానికి జ్ఞాపకార్థంగా మునగాలలో రెండస్తుల అమవీరుల స్మారక భవనం నిర్మించారు. భవనం ముం దు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య నిలువెత్తు కాంస్య విగ్రహన్ని ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక కృషి చేశారు. ఇంకా మునగాల శాఖ గ్రంథాలయానికి స్వంత ఖర్చులతో తన పేరు మీద విశాలమైన ఆడిటోరియం బిల్డింగ్‌ను నిర్మాణం చేయించి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ప్రజాశక్తి వారపత్రిక అవిర్భావం నుంచి తుదిశ్వాస విడిచే వరకు నవతెలంగాణ చందాదారులు కొనసాగి ఆదర్శ కమ్యూనిస్టుగా గుర్తింపు తెచ్చుకున్నారు. సీపీఐ(ఎం)లో క్రమ శిక్షణ కలిగిన నాయకులుగా పేరును సంపాదించుకున్నారు. కాంతారెడ్డి ఉద్యమాలకు పోరాటాలకు సేవలకు భార్య సక్కుబాయమ్మ కడ దాకా అండగా నిలిచారు. కాంతారె డ్డి భార్య సక్కుబాయమ్మ, కుమారుడు డాక్టర్ శ్రీనివాస రెడ్డి, కుమార్తెలు డాక్టర్స్ కర్రి అనంత లక్ష్మీ, ఒంటెద్దు విజయ లక్ష్మీ ఉన్నారు.



సంస్మరణ సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మునగాల



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ము నగాల గ్రామ మాజీ సర్పంచ్ వుప్పుల కాంతారెడ్డి సంస్మరణ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకట రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 19న గురువారం నల్లపాటి నాగేశ్వరరావు రైస్ మిల్ ఆవరణలో సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.కాంతారెడ్డి తాను నమ్మిన సిద్ధాంతాల కోసం ఏడు దశాబ్దాల పాటు ప్రజలతో మమేకమై పనిచేశారని గుర్తుచేశారు. మునగాల సింగిల్ విండో చైర్మెన్‌గా ఎల్ 33 ఎత్తిపోతల పథకం చైర్మెన్‌గా సుదీర్ఘ కాలం పని చేసి రైతాంగానికి సేవలందించారని తెలిపారు. హుజూర్‌నగర్ కోదాడ నియోజక వర్గాలతో పాటు మునగాల పరగణాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కాంతారెడ్డి శ్రమించారని తెలిపారు. సంస్మరణ సభకు రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సభకు ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మీ, నల్లగొండ మాజీ శాసనసభ సభ్యులు నంద్యాల నర్సింహారెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి హాజరుకానున్నట్టు తెలిపారు.

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కొలిశెట్టి వజ్రమ్మ మృతి

- ఎర్రజెండా కప్పి జోహార్లు అర్పించిన సీపీఐ(ఎం)

జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట



కుడకుడ గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు తల్లి కొలిశెట్టి వజ్రమ్మ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు అన్నారు.బుధవారం ఆమె అనారోగ్యంతో మరణించడంతో స్థానిక నివాసంలో ఆమె పార్తివదేహంపై ఎర్రజెండా కప్పి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వజ్రమ్మ పార్టీ సభ్యులుగా సానుభూతి పరులుగా ఉండి అనేక ఉద్యమాలకు పోరాటాలకు సహకారాన్ని అందించారని పేర్కొన్నారు. తన భర్త తెలంగాణ సాయుధ పోరాట యోధుడు అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారని తెలిపారు. తన ఇద్దరు కుమారులు కూడా సీపీఐ(ఎం) పార్టీ, ప్రజానాట్యమండలి లో పనిచేసే విధంగా తగిన ప్రోత్సాహన్ని అందించారని పేర్కొన్నారు.వజ్రమ్మ మృతికి పార్టీ జిల్లా కమిటీ తరపున సంతాపం సానుభూతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న,జె. నరసింహరావు, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి రాంబాబు,కుడ కుడ సిపిఎం శాఖ కార్యదర్శి కంచుగట్ల శ్రీనివాస్, టూ టౌన్ కమిటీ సభ్యురాలు పిండిగ నాగమణి తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఫౌండేషన్ కోర్స్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండలోని ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఎస్సీ నిరుద్యోగ అభ్యర్థులకు గ్రూప్ 2,3,4,లలో మూడు నెలల పాటు ఉచిత ఎగ్జామినేషన్ కోచింగ్, ప్రత్యేక ఫౌండేషన్ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 100 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. tsstudycircle. In వెబ్‌సైట్‌లో ఈనెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డిగ్రీ మెరిట్ ఆధారంగా ఫిబ్రవరి 2, 5వ తేదీలలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉచిత శిక్షణ కార్యక్రమం ఫిబ్రవరి 6వ తేదీన ప్రారంభమై మే5వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు 8465035932, 9010895239లను సంప్రదించాలని తెలిపారు. గతంలో ఉచిత శిక్షణ పొందిన వారు అనర్హులని పేర్కొన్నారు.

గ్రామదేవతల పండుగలో జెడ్పీ చైర్మెన్ నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పల్లగొర్ల సుఖేందర్ యాదవ్ ఇంట్లో బుధవారం జరిగిన గ్రామ దేవతలు, యల్లమ్మ బిమల్లన్న పండుగలకు జిల్లా ప్రజా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కనుకు అంజయ్య, మాజీ ఎంపీటీసీ చీనేటి సత్తయ్య, మండల నాయకులు ఈద నర్సింహ్మ, ఉప సర్పంచ్ శ్రీపతి సైదులు, వరికుప్పల వెంకన్న, బాషపాక రవి కుమార్, గుత్తా కరుణాకర్ రెడ్డి, డెంకల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

లైంగికదాడి నిందితులను కఠినంగా శిక్షించాలి

- ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి సత్వరమే శిక్ష విధించాలి
- బాలిక కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
- రాష్ట్ర మహిళా కమిషన్ స్పందించాలి
- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి


నల్లగొండ

నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలోని అంగడిపేటలో మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్ చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. బుధవారం ఐద్వా ఆధ్వర్యంలో బాలిక స్వగ్రామం మైలాపురం వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం మల్లేపల్లి కోదాడ హైవేపై జరిగిన భారీ రాస్తారోకోను నిర్వహించి మాట్లాడారు. గుర్రంపూడ్ మండలం మైలాపురం గ్రామానికి చెందిన బాలికను నమ్మబలికించి కారులో ఎక్కించుకొని అంగడిపేటలోని వస్త్ర దుకాణంలోకి తీసుకెళ్లి గ్యాంగ్ రేప్ చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. బాధిత బాలిక కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి సత్వరమే శిక్షలు పడేవిధంగా చూడాలన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ స్పందించాలని కోరారు. బాలిక అత్యాచారానికి గురై 24 గంటలు దాటిన మహిళా కమిషన్ స్పందించకపోవడం శోచనీయమన్నారు. సత్వరమే మహిళా కమిషన్ చైర్మెన్ బాధిత కుటుంబాన్ని సందర్శించి భరోసా కల్పించి ప్రభుత్వం ద్వారా రావలసిన ఎక్స్ గ్రేషియా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా ఐద్వా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలే బోయిన వరలక్ష్మి, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు నిమ్మల పద్మ, నాయకులు కామేశ్వర్, పెరిక విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


దేవరకొండ

దేవరకొండ : పీఏ పల్లి మండలం అంగడిపేటలో మంగళవారం విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడిని ఖండిస్తూ విద్యార్థి, యువజన, ప్రజాసంఘాల, ఆధ్వర్యంలో బుధవారం నిరసనలు తెలిపారు. మృతురాలు బాలిక కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, దిశా, నిర్భయ, ఘటనలో నిందితులను శిక్షించిన విధంగా బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితులను శిక్షించి న్యాయం చేయాలని స్థానిక బస్టాండ్ వద్ద ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో బాలికపై జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ పట్టణంలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కళాశాల తరగతులను బహిష్కరించి రాస్తారోకో నిర్వహించారు. బాలిక తండ్రి యాదగిరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ప్రధాన నిందితుడైన దిలీపును అదుపులోకి తీసుకున్నట్లు డీఎస్పీ నాగేశ్వరరావు తెలిపారు. దీంతో విద్యార్థి సంఘాలు రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కోర్ర రామ్ సింగ్‌నాయక్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగా వెంకటేష్, వంగూరి వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వలమల్ల ఆంజనేయులు, నూనె సురేష్, కార్తీక్, ఇలియాస్, అర్జున్, సైదులు, తదితరులున్నారు.

పెద్దవూర : మహిళలలకు, చిన్నారులకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమల్ల వెంకటేష్ అన్నారు. బుధవారం నాగార్జునసాగర్ నియోజకవర్గంలో గుఱ్ఱంపోడులో బాలిక కుటుంబానికి న్యాయం జరగాలని మద్దతుగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జున సాగర్ నియోజకవర్గం గుర్రంపోడు మండలంలో మైలాపురం గ్రామంలో మైనర్ బాలికను అతికిరాతంగా అఘాయిత్యం చేసి, హత్య చేయడం దారుణమన్నారు. రాష్ట్రంలో మహిలకి రక్షణ లేదని, గంజాయి, డ్రగ్స్‌కి అడ్డాగా మారిందని ఆరోపించారు. బాలికను అఘాయిత్యం చేసిన ముగ్గురు నిందుతులను ఉరితీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ బత్తుల ప్రసాద్, గుర్రంపోడు మండల అధ్యక్షులు కొమ్ము రమేష్, నియోజకవర్గ బీవీఎఫ్ కన్వీనర్ నిరసనమెట్ల మహేష్, తరి నగేష్ తదితరులు పాల్గొన్నారు.


పెద్దవూర

ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- ప్రజా సంఘాల సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-నల్లగొండ



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని కతాల్ గుడలో ప్రజా సంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించచారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతుందన్నారు. ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తామని, నల్లధనం తీసుకొచ్చి పేదల అకౌంట్లో వేస్తామని ఇచ్చిన హామీ నీటి మూటగానే మిగిలిందన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను దొంగ చాటున పార్లమెంటులో పెట్టడానికి చూస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా జనవరి 26న జిల్లా కేంద్రంలో జరిగే ట్రాక్టర్ ర్యాలీ, ఏప్రిల్ 5న ఢిల్లీ పార్లమెంట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కార్మికుల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ, ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి, రైతు సంఘం పట్టణ ఉపాధ్యక్షులు దండంపల్లి యాదయ్యలు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదలకు పని కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి 10 లక్షల నగదు ఇవ్వాలని, సమబావనా సంఘాల పావలా వడ్డీ రుణాలు సకాలంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు రుణ సదుపాయం కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస, ఐద్వా , తెలంగాణ రైతు సంఘం నాయకులు కంచర్ల రామకృష్ణారెడ్డి, పామనగుండ్ల కలమ్మ, రాజు జ్యోతి, మాధగోని యాదయ్య, రాములమ్మ, లింగమ్మ, పాలకూరి అంజయ్య, చౌగోని జయలక్ష్మి, వెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వర్ధంతి

నవతెలంగాణ-చండూర్

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ సీఎం ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా బుధవారం మున్సిపల్ పట్టణంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడారు. తెలుగు ఆత్మ గౌరవాన్ని ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిచెప్పిన మహనేత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఆయన సేవలను కొనియాడారు. చండూరు మండల పార్టీ అధ్యక్షులు ఎర్రజల్ల లింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి మక్కిన అప్పారావు, నారాయణపూర్ మండల అధ్యక్షులు ఏర్పుల సుదర్శన్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోసుకొండ వెంకటేష్, చండూరు మండల ప్రధాన కార్యదర్శి ఎండీ.షరీఫ్, మునుగోడు మండల కన్వీనర్ రావెల ఆందోని, నాయకులు గంట అంజయ్య, తోకల యాదయ్య నందగిరి కృష్ణ, కావలి బిక్షం, సాపిడి నరసింహ, మారగోని పాపయ్య కులుకులపల్లి యాదయ్య, జేమ్స్, గండూరి మురళి, బొడ్డు బిక్షం, పడాల కనకయ్య సుంకరి ముత్తయ్య, పడపంగి పాల్గొన్నారు.


చండూర్


మిర్యాలగూడ


మిర్యాలగూడ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఎన్టీఆర్ విగ్రహానికి ఆ పార్టీ రాష్ట్ర నాయకులు బంటు వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధికార ప్రతినిధి నెల్లూరు దుర్గాప్రసాద్, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ జడ్పు చైర్మెన్ సీడీ. రవికుమార్, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు వింజం రాజేందర్ పూలమాలు వేసే నివాళులర్పించారు. ఆర్డిఓ ఆఫీస్ ముందు తెలుగుదేశం పార్టీ పతాక ఆవిష్కరణ చేశారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని నలుదిశలు వెలిగేత్తి చాటిన మహనీయుడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కాసుల సత్యం జడ రాములు యాదవ్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులుగౌడ్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గుంజ కొండలు, గుంజ వాసు, ముక్కెర అంజిబాబు, శ్రీను, రవి, సైదులు, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.


హాలియా

హాలియా : నందమూరి తారక రామారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముువ్వ అరుణ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆయన వర్ధంతిని పురస్కరించుకొని హాలియాలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రామారావు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు సంఘం అధ్యక్షులు ఉద్దారి నర్సింహారెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కంచర్ల వెంకన్న, నిడమానూరు మండల అధ్యక్షులు మంద తిరపతయ్య, హరినాయక్, రమణారెడ్డి, వెంకన్న, సైదులు, హాలియా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వేముల రామస్వామి, ముజ్జా రవి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని కడపర్తి గ్రామంలో నిరుపేద దళిత కుటుంబానికి చెందిన ఉడుగు మధు అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్ మధు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తుడుసు సైదులు, కొండ శంకర్‌గౌడ్, శ్రీను, విక్రమ్, యాతాకుల అంజి, ఉడుగు రవి, విగ్నేష్, ఉడుగు దశరథ, నాగరాజు , భూపతి నరేష్, వెంకన్న, పందిరి సతీష్ పాల్గొన్నారు.



సీఎం ఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని ఏపి లింగోటం గ్రామానికి చెందిన గందమల్ల దయాకర్‌కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.15వేల చెక్కును బుధవారం స్థానిక నాయకులచే భాదితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ నాయకులు గద్దగూటి యాదగిరి, నాయకులు గడ్డం పశుపతి, కొరివి శివరాం, మేడబోయిన ఐలయ్య, మేడబోయిన అంజయ్య, దాసరి లింగయ్య, ఓరుగంటి రాములు, తవిటి శేఖర్, యాదగిరి, రంఘనాద్ తదితరులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా పరిశీలకుడికి ఆహ్వానం


నవతెలంగాణ-నల్లగొండ



ఖేలో ఇండియా హాకీ సెంటర్ పరిశీలకుడుగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నుండి వచ్చిన కోచ్ సుబ్బారావుని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సభ్యులు సాదరంగా బుధవారం జిల్లా కేంద్రానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పరిశీలకుడు సుబ్బారావు నల్లగొండ హాకీ ఖేలో ఇండియా సెంటర్‌ను నిర్వహించడానికి కావలసిన మౌలిక సదుపాయాల కల్పనకు ఎన్జీ కాలేజ్ మైదానాన్ని, మేకల అభినవ్ స్టేడియం మైదానాన్ని పరిశీలించిన అనంతరం మేకల అభినవ్ అవుట్డోర్ స్టేడియంలో ఉన్న సదుపాయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుబ్బారావుని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి మక్బూల్, ఆఫీస్ సిబ్బంది, ఉమ్మడి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కోశాధికారి బొమ్మపాల గిరిబాబు, ఉపాధ్యక్షులు ఇమామ్ కరీం, కార్యవర్గ సభ్యుడు మద్ది కర్నాకర్, యావర్, స్టేడియం అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్ రహీం, సభ్యులు పాల్గొన్నారు.

సుధా బ్యాంకు సేవలు అభినందనీయం

నవతెలంగాణ-నకిరేకల్



సుధా బ్యాంకు అందిస్తున్న సేవలు అభినందనీయమని పలువురు ఖాతాదారులు అభిప్రాయపడ్డారు. బుధవారం స్థానిక గీతా మందిరంలో సుధా బ్యాంకు ఆత్మీయ సమ్మేళనం బ్యాంకు చైర్మెన్ మీలా మహదేవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఖాతాదారులు మాట్లాడారు. అనంతరం బ్యాంకు పాలకవర్గం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్‌ను, యూపీఐ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఎండీ. పెద్దిరెడ్డి గణేష్, వైస్ చైర్మెన్ పొనుగోటి నిర్మల, డైరెక్టర్స్ భువనగిరి భాస్కర్, కక్కిరేని చంద్రశేఖర్, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యలంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి అధ్యక్షతన గురువారం ఉదయం 10.30 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు మండలాభివృద్ధి అధికారి వర్కాల మోహన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రతినిధులు, సంబందిత అధికారులు సరైన సమాచారంతో సకాలంలో హజరుకావాలని పేర్కొన్నారు.

కంటి వెలుగు శిబిరాల పరిశీలన

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ మున్సిపాలిటీలో నేటి నుండి ప్రారంభం కానున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమానికి సంబంధించి వివిధ వార్డులలో ఏర్పాటు చేసిన శిబిరాలను మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏర్పాట్లు పూర్తి అయినట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాములు, డీఈలు అశోక్, నర్సింహారెడ్డి, రెవెన్యూ అధికారులు ఆరిఫుద్దీన్, పవన్‌కుమార్, వివిధ వార్డ్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, మెప్మా, ఐసీడీఎస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద కుట్రలను తిప్పికొట్టాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు



ప్రజా వ్యతిరేక విధానాల పేరుతో, మతం పేరుతో మనుషుల్లో విష బీజాలు నాటుతున్న బీజేపీ విధానాలను ప్రజలు తిప్పి కొట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలో ఆ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాలమూరు, రంగారెడ్డి జిల్లా ప్రాజెక్టుని తక్షణమే పూర్తి చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో లింకు రోడ్లన్నీ, సీసీ రోడ్లని వేయాలన్నారు. గట్టుప్పల మండల కేంద్రంలో ప్రమాదమైన ఫార్మ కంపెనీ రద్దు చేయాలని, విద్యుత్ సంస్కరణ బిల్లుని ఉపసంహరించుకోవాలని, రైతులందరికీ గిట్టుబాటు ధర కల్పించాలని, రైతు మద్దతు ధర చట్టం తేవాలని ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన తీర్మానం చేశారు. గట్టుప్పల్, చండూరు మండలాల్లో ఉన్న ప్రభుత్వ భూములను నిరుపేదలకు, ఇండ్లు లేని వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాసంఘాల నిర్మాణం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్, మోగుదాల వెంకటశం, లింగయ్య, జేరిపోతుల ధనంజయ, తదితరులు పాల్గొన్నారు.

ఆలిండియా సీఐటీయూ మహాసభలో ఉమ్మడి జిల్లా నేతలు

నవతెలంగాణ-నల్లగొండ

బెంగళూరులో జరుగుతున్న సీఐటీయూ ఆల్ ఇండియా 17 వ మహాసభలకు నల్లగొండ ఉమ్మడి జిల్లా నుండి ఇద్దరికీ అవకాశం దక్కింది. అవకాశం దక్కిన వారిలో నల్లగొండ జిల్లా నుండి సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా నుండి సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డికి అవకాశం దక్కింది. వీరిద్దరూ బెంగళూరులో జరుగుతున్న


ఆల్ ఇండియా మహాసభల్లో పాల్గొన్నారు.

మేకల అభినవ్ అవుట్‌డోర్ స్టేడియం డెవలప్‌మెంట్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండ మేకల అభినవ్ అవుట్ డోర్ స్టేడియం డెవలప్మెంట్ నూతన కమిటీ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, అధ్యక్షులుగా బొమ్మపాల గిరిబాబు, గౌరవ సలహాదారులుగా డాక్టర్ ఏసీహెచ్ పుల్లారావు, గొట్టిపాటి కర్తయ్య, యానాల ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా, ఇమామ్ కరీం, ప్రధాన కార్యదర్శిగా షేక్ రహీం, కోశాధికారిగా బాగిడి అర్జున్, జాయింట్ సెక్రటరీలుగా మద్ది కర్నాకర్, అంబటి



ప్రణీత్, బోయ మధు, రాచూరి గణేష, షరీఫ్, జీవను, సుందర్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాలరెడ్డిని నూతన కమిటీ సన్మానించింది.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి



నవతెలంగాణ -నార్కట్ పల్లి

బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్. వెంకటేశ్వర్లు కోరారు. మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెంలో పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి నేటికీ అమలు చేయలేదన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళితులునికి మూడెకరాల భూమి, రేషన్ కార్డులు, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు వెంటనే పూర్తి చేసి ప్రాజెక్టు కింద ఉన్న లక్షల ఎకరాలకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, మాజీ మండల కార్యదర్శి గాలి నరసింహ, నాయకులు మండల కమిటీ సభ్యులు చింతపల్లి బయన్న, నన్నేసాబ్, ఆమనగంటి ఐలయ్య, దండు రవి, శంకర్ రెడ్డి సోమనబోయిన సైదులు, భగవంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

2లక్షలా 90 వేల మొక్కలు పెంచాలి

- ఎంపీడీవో గుండగోని యాదగిరిగౌడ్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల వ్యాప్తంగా 29 గ్రామపంచాయతీలో రానున్న హరితహారం కార్యక్రమానికి రెండు లక్షల 90 వేల మొక్కలు పెంచాలని ఎంపీడీవో గుండాగోని యాదగిరిగౌడ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎనుగుల దోరి గ్రామంలో బుధవారం నర్సరీను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. మండలంలో రెండు లక్షల 90 వేల మొక్కలు నాటేందుకు ప్రతి నర్సరీలో పదివేల మొక్కలను సంసిద్ధం చేస్తున్నామని చెప్పారు. వన సేవకులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఆయా గ్రామాల సర్పంచులు నర్సరీలపై ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. మొక్కలను ఏపుగా పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నర్సరీలలో మొక్కల పెంపకం పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల వ్యాప్తంగా నర్సరీలో మొక్కల పెంపకాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి గీతాంజలి పాల్గొన్నారు.

బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు పూర్తి చేయాలి

- రైతు సంఘం జిల్లా నాయకులు

ఎస్ఆర్.వెంకటేశ్వర్లు

నవ తెలంగాణ -నార్కట్‌పల్లి

లక్ష ఎకరాలకు సాగు నీరు అందించే బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ఎత్తిపోతల ప్రాజెక్టు నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేసి రైతులకు నీరు అందించాలని రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్ఆర్.వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల పరిధిలోని ఎనుగుల దోరి గ్రామంలో రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో 500 మంది రైతులకు సభ్యత్వం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పత్తికి ప్రభుత్వం మద్దతు ధర రూ.10వేలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షులు చెరుకు పేద్దులు, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి నరసింహ, రైతు సంఘం మండల నాయకులు పన్నాల యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రైతుల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం

- సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ-నల్లగొండ



రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, స్వామినాథన్ కమిషన్ అమలు చేస్తామని, రైతులకు హామీలు ఇచ్చి కేంద్రంలో అధికారంలోనికి వచ్చిన బీజేపీ ప్రభుత్వం రైతుల నడ్డి విరిచే చట్టాలను తీసుకువచ్చి వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలో నెట్టిన కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు పెద్ద ఎత్తున పోరాడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం బుధవారం సీపీఐ కార్యాలయంలో జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్ వర్గాలకు లక్షలాది రూపాయలు సబ్సిడీస్తూ రైతులకు ఇస్తున్న సబ్సిడీలను ఎత్తి వేసిందన్నారు. రైతులు అరుగలాలు కష్టపడి పండించిన పంటలకు ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరలు పెట్టిన పెట్టుబడులకు పొంతన లేకుండా పోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీని లక్ష రూపాయల వరకు ఎకకాలంలో వెంటనే మాఫీ చేయాలన్నారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు బీ.యాదగిరిరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం వలన రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయన్నారు. ఈ రైతాంగ సమస్యలపై దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు మొయినుద్దీన్ అధ్యక్షత జరిగిన సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి గురిజా రామచంద్రం, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా నాయకులు దేప సుదర్శన్‌రెడ్డి, గోపాలు కనకయ్య, పద్మ, బండమీది యాదయ్య,వెంకన్న, బుర్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ- చివ్వేంల



మండలపరిధిలోని బండమీది చందుపట్ల గ్రామ సీపీఐ(ఎం) శాఖ సభ్యులు గుద్దేటి పరుశరాములు తండ్రి గుద్దేటి పిచ్చయ్య దశదినకర్మ సందర్భంగా బుధవారం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు జె.నరసింహారావు, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి రాంబాబు పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి వెంట మండల కమిటీ సభ్యులు బచ్చలకూరి రామ్ చరణ్ ,గ్రామ శాఖ కార్యదర్శి కొండేటి ఉపేందర్ ,శాఖ సభ్యులు గుద్దేటి శేఖర్, శశి తదితరులు ఉన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
గురువారం 19 జనవరి 2023

కంటి వెలుగు కేంద్రాలను పరిశీలించిన ఆర్డీఓ

నవతెలంగాణ -హుజూర్‌నగర్

ఈనెల 19వ తేదీ నుండి ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కేంద్రాలలో సౌకర్యాలను బుధవారం హుజూర్నగర్ ఆర్డీఓ వెంకరెడ్డి నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ కంటి వెలుగు పరీక్షల కోసం వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో దామోదర్, ఆర్ఐ ఎండీ.షరీఫ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, యాకూబ్ పాషా ఆర్ఐ రజిత, డీఎండీఓ ఎండీ. నిరంజన్ డాక్టర్ పుష్ప, ఏ.రాజశేఖర్, సబితా, సీత, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం సభకు తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు



- కార్యకర్తలతో లారీ ఎక్కిన మంత్రి జగదీశ్ రెడ్డి
- బీఆర్ఎస్ బహిరంగ సభ కు తరలి వెళ్లిన మంత్రి

నవతెలంగాణ-సూర్యాపేట

ఖమ్మంలో బుధవారం జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభ నేపథ్యంలో తన కాన్వాయ్ ను పక్కన పెట్టిన విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి కార్యకర్తల తో జత కట్టారు. తాను మంత్రి ని అనే గర్వానికి పోకుండా, హోదా ను పక్కన పెట్టారు. సూర్యాపేట రూరల్ మండలం సోలిపేట గ్రామం నుండి కార్యర్తలు వెళుతున్న లారీ లో ఎక్కి ఖమ్మం వరకు ప్రయాణించి వారి లో జోష్ నింపారు. లారీలో మంత్రి ఎక్కి వారు పాటు సభ వరకు రావడం కార్యకర్తలను ఆశ్చర్యానికి గురి చేసింది. మంత్రి చర్యతో కాసేపటికి తేరుకున్న కార్యకర్తలు మంత్రి తో ముచ్చటిస్తూ,సభా ప్రాంగాణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ 2014 కు ముందు రామరాజ్యం అని చెప్పిన బీజేపీ 9 ఏళ్లుగా చేసేది రాక్షస పాలన అని ఆరోపించారు. బీజేపీకి ప్రజలు రాం రాం చెప్పబోయే రోజులు దగ్గర్లో నే ఉన్నాయ్ అన్నారు.ఖమ్మం బీఆర్ఎస్ సభ తో దేశంలో రాజకీయంగా పెను మార్పులు తథ్యం అన్నారు. తెలంగాణ లో కేసీఆర్ చేసిన అభివృద్ధి నమూనా ను యావత్ భారతావణి కోరుకుంటుందన్నారు. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించిన నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు.

సీఎం కేసీఆర్ సభ విజయం పట్ల హర్షం
పేటలో సంబురాలు చేసిన శనగాని

ఖమ్మంలో సీఎం కేసీఆర్ నిర్వహించిన బీఆర్ఎస్ బహిరంగ సభ విజయవంతం కావడం పట్ల జిల్లా నాయకులు శనగాని రాంబాబు గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్డులో ముస్లిం మైనార్టీ నాయకులు సాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం బహిరంగ సభ విజయవంతం కావడంతో సీఎం కేసీఆర్ దేశ్‌కినేతగా మారారన్నారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, ఖాసీం, లాలు, మునీర్, మారయ్య, గురుమూర్తి, వీరస్వామి, మసూద్, శంషోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం సభకు తరలిన పేట మహిళ నాయకురాళ్లు

ఖమ్మం పట్టణంలో బుధవారం నిర్వహించిన బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు జిల్లా కేంద్రానికి చెందిన మహిళా నాయకురాళ్ళ ఆధ్వర్యంలో మహిళలు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మహిళ నాయకురాళ్లు ఎస్.కె సల్మా మస్తాన్, దండు రేణుక లు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించిన ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు తెలంగాణను దేశానికి దిక్సూచిగా మార్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా విభాగం నాయకురాలు సారంగుల కరుణశ్రీ, కళ్లేపల్లి మహేశ్వరి లతోపాటు పెద్ద ఎత్తున మహిళలు బీఆర్ఎస్ తొలి సభకు ఖమ్మం తరలి వెళ్లారు.

పాలకీడు :ఖమ్మం బహిరంగ సభకు పాలకీడు మండలం 22 గ్రామపంచాయతీల నుండి భారీగా కార్యకర్తలు హాజరైనట్టు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి తెలిపారు. గ్రామ గ్రామాన ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చారన్నారన్నారు. మండల నుండి అత్యధికంగా హాజరైన కార్యకర్తలకు, ప్రజలకు అంజిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. అన్ని గ్రామాల్లో పార్టీ క్యాడర్ సమయతమై పనిచేశారని అభినందించారు.

హుజూర్‌నగర్‌రూరల్ :బుధవారం ఖమ్మం జిల్లాలో జరుగుతున్న బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు హుజూర్‌నగర్ మండలంలోని అన్ని గ్రామాల నుండి బీఆర్ఎస్ శ్రేణులు



తరలివెళ్లారు. మండల పరిధిలోని వేపాలసింగారం గ్రామంలో స్థానిక శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ఖమ్మం వెళ్లుతున్న బీఆర్ఎస్ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఆయా కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముడెం గోపిరెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు ఉన్నారు.

నాగారం:బీఆర్ఎస్ పార్టీ తొలి బహిరంగ సభను సీఎం కేసీఆర్ ఖమ్మంలో బుధవారం నిర్వహిస్తున్న నేపథ్యంలో శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య ఆధ్వర్యంలో ఆయా గ్రామాల నుండి వేలాదిగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సభకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు



గుండగాని అంబయ్య, యారాల రామ్‌రెడ్డి, వడ్డే పరశారాములు, పొదిల రమేష్, దోమల బాలమల్లు , తరాల ఆంజనేయులు, తీగుళ్ల ప్రశాంత్, నాతి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల:టిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఖమ్మం పట్టణంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు నేరేడుచర్ల పట్టణం, మండలం నుండి పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు అరి బండి సురేష్ బాబు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం భారీ బహిరంగ సభకు భారీగా వాహనాలతో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో బయలుదేరారు. బయల్దేరిన వారిలో మున్సిపల్ చైర్మెన్ చందమళ్ళ జయబాబు, పెంచికల్ దిన్న, చిల్లేపల్లి పీఏసీఎస్ చైర్మెన్ శాఖమూరి శ్రీకాంత్ అనంత్ శ్రీనివాస్ గౌడ్, గ్రంధాలయం ఛైర్మెన్ గుర్రం మార్కండేయ,బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు సైదులు,నాగండ్ల శ్రీధర్,వల్లంసెట్ల రమేష్ బాబు,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,గ్రామ శాఖ అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

అర్వపల్లి : ఖమ్మంలో జరగనున్న బీఆర్ ఎస్ పార్టీ భారీ బహిరంగ సభకు మండలంలోని మండల కేంద్రంలోని వివిధ గ్రామాల్లో నుండి ఎంపీపీ మన్న రేణుక లక్ష్మీనరసి యాదవ్ జెడ్పీటీసీ దావల వీరప్రసాద్ యాదవ్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గుండ గాని సోమేష్ గౌడ్ పిఎసిఎస్ చైర్మన్ కుంట సురేందర్ రెడ్డి మరిశెట్టి ఉపేందర్ ఇతర నాయకుల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ కార్యకర్తల సభకు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు .

తిరుమలగిరి : ఖమ్మంలో జరుగుతున్న బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వేల సంఖ్యలో భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ పోతరాజు రజనీ రాజశేఖర్, ఎంపీపీ నెమరుగోమ్ముల స్నేహలత, జెడ్పీటీసీ దుపటి అంజలి రవీందర్, నాయకులు. సంకేపల్లి నరోత్తం రెడ్డి,మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్,కందుకూరి లక్ష్మయ్య, కందుకూరి ప్రవీణ్,డి.రవీందర్,తెడ్డు భాస్కర్, కౌన్సిలర్లు బత్తుల శ్రీనివాస్, గిలకత్తుల ప్రియలత రాము గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ తొలి బహిరంగ సభకు బుధవారం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రం తోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పలు వాహనాల్లో భారీగా తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, కటకం వెంకటేశ్వర్లు,గోపగాని శ్రీనివాస్ గౌడ్,గోపగాని రమేష్ గౌడ్,గుండగాని రాములు గౌడ్,నల్లు రామచంద్రారెడ్డి,ఎల్లబోయిన బిక్షం,తునికి సాయిలు, గడ్డం ఉప్పలయ్య. గునిగంటి సంతోష్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తరలి వెళ్లారు.

మోతే: ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ మహాసభకు మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు బిఆర్ఎస్ నాయకులు మండల బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కారింగుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారము భారీ ఎత్తున తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కారింగుల సత్యనారాయణ గౌడ్ కార్యదర్శి దుర్గయ్య వీరబోయిన వెంకన్న బో రాజు రాము లు పి వెంకన్న పాల పూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



నవతెలంగాణ -నేరేడుచర్ల

మండల కేంద్రంలో టీడీపీఆధ్వర్యంలో ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ప్రధాన కూడలి వద్ద ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాల్వాయి రమేష్, ఇంజమూరి వెంకటయ్య, పొనుగోటి జంగయ్య , గుమ్మడపు నాగేశ్వరరావు , కుంటిగొర్ల రామచంద్రయ్య , యడవెల్లి వెంకటరెడ్డి , పచ్చిపాల వెంకన్న యాదవ్ , సైదాచారి , తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట:కాంగ్రెస్ పార్టీ కంచుకోటను బద్దలు కొట్టి కేవలం 9 నెలల కాలంలో టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ దేనని ఎన్టీఆర్ అభిమాని పెద్దిరెడ్డి రాజాఅన్నారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా బుధవారం



స్థానిక నల్లాల బావి సెంటర్‌లో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బీసీలకు రాజ్యాధికారంలో రిజర్వేషన్లు, మహిళలకు 33శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలుగువారికి గౌరవం దక్కే విధంగా భారతరత్న ఎన్టీఆర్ కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు నేరేళ్ల మధు గౌడ్, చంటిబాబు, శారథదేవి,కొండపల్లి సాగర్,శనగాని రాంబాబు గౌడ్, సలిగంటి శ్రీను, భూక్యరాజు, అంజయ్య, సకినాల కృష్ణ, రామాచారి, గోపి, మధు, బాణాల రాము, యశోద తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్:పట్టణంలోని టీడీపీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 27 వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువుర నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ పని చేసిన కాలంలో ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమన్నారు. ఆయన సజీవంగా లేకపోయినా ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మండలవెంకటేశ్వర్లు టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి శీతల రోశపతి, కొమగానే వెంకటేశ్వర్లు, ఆళ్ల భాగ్యమ్మ, మీసాల సైదులు, ఎలుక వెంకటేశ్వర్లు, ఉండేటి సతీష్, గుండు వెంకటేశ్వర్లు, వల్లభ దాస్, కోటయ్య చంద్రగిరి, మేరీ తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్:తెలుగుజాతికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని టీడీపీ రాష్టనాయకులు తొండపు సతీష్ కుమార్, నంబూరి సూర్యం అన్నారు. బుధవారం పట్టణంలోని పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారీ ర్యాలీతో మున్సిపాలిటీ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పిడతల శ్రీనివాసరావు, ఓరుగంటి ప్రభాకర్, ముత్తినేని సైదేశ్వరావు, 3వవార్డు కౌన్సిలర్ సామినేనినరేష్, ఉన్నం హన్మంతరావు, శోభన్ బాబు, కోదాటి గురవయ్య, ఏటుకూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి:సామాన్యుడి నుండి అసమాన్యుడిగా ఎదిగిన నాయకుడు నందమూరి తారక రామారావు అని టీడీపీ డివిజన్ నాయకులు పాల్వాయి రమేష్ అన్నారు. మండల పరిధిలోని అబ్బిరెడ్డిగుడెం గ్రామంలో బుధవారం షేక్ రంజాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు 27వ వర్ధంతికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు పతకోటి లింగారెడ్డి, కేసర నాగయ్య, మస్తాన్, సీతారామరెడ్డి, లింగయ్య, నర్సింహ, పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

317 జీవో బాధితులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, త్వరలో జరగబోతున్న ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకనటలో పేర్కొన్నారు. కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత కేడర్ స్ట్రెంత్ విభజనలో భాగంగా జిల్లా స్థానికతను చూడకుండా వందల సంఖ్యలో జూనియర్ ఉపాధ్యాయులను తమ అభీష్టానికి భిన్నంగా ఇతర జిల్లాలకు బదిలీ చేశారని, ప్రస్తుత కౌన్సిలింగ్‌లో వారికి తగిన విధంగా న్యాయం చేయాలని కోరారు. ప్రస్తుతం రేషనలైజేషన్ చేపట్టకుండా ఉండాలని, ఉపాధ్యాయుల బదిలీల కోసం అన్ని ఖాళీ స్థానాలను ఓపెన్ చేయాలని తెలిపారు. సీనియార్టీ లిస్టుల రూపకల్పనలో, ఉపాధ్యాయుల బదిలీ పాయింట్లలోనూ ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

బీఆర్ఎస్ తొలి బహిరంగ సభ విజయవంతం



- దేశంలో రైతు సర్కారు బీఆర్ఎస్ లక్ష్యం
- 24వ వర్డ్ కౌన్సిలర్ బత్తుల లక్ష్మీ జానీ యాదవ్

నవ తెలంగాణ-సూర్యాపేట

దేశంలో రైతు సర్కారు లక్ష్యంగా ఏర్పాటు చేసే లక్ష్యంతో ఖమ్మంలో జరిగిన బి ఆర్ ఎస్ పార్టీ తొలి బహిరంగ సభ విజయవంతం అయిందని 24వ వర్డ్ కౌన్సిలర్ బత్తుల లక్ష్మీ జానీ యాదవ్ అన్నారు. బుధవారం ఖమ్మంలో జరిగిన సభ అనంతరం ఆమె స్థానికంగా విలేకర్లతో మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధి దేశానికి సందేశంగా ఈ బహిరంగ సభ జరిగిందన్నారు.దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి అమలు చేయని, కనీసం అమలు చేయడానికి సాహసించని పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసి, విజయవంతం చేశారన్నారు. దేశంలో రైతు సర్కారే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. దేశంలో బిజెపి నిరంకుశ పాలనను ఎదుర్కోవడం ఒక భారత రాష్ట్ర సమితి, సీఎం కేసీఆర్ తో సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను జిల్లా వ్యాప్తంగా విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి దేశంలో అధికారంలోకి రావడంమే లక్ష్యంగా పనిచేయాలన్నారు.బహిరంగ సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్‌తో జాతీయస్థాయి రాజకీయాల్లో గుణాత్మక మార్పు



- భారీగా తరలి వెళ్లిన గులాబీ శ్రేణులు
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

బీఆర్ఎస్‌తో జాతీయస్థాయి రాజకీయాల్లో గుణాత్మక మార్పు వస్తుందని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం పట్టణంలో ఖమ్మం భారీ బహిరంగ సభకు వేలాది మంది పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ర్యాలి నిర్వహించి తెలంగాణ తల్లికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బహిరంగ సభకు వెళ్లే వాహనాలతో కూడిన ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నాయకత్వ లోపంతో కుదేలవుతున్న భారతదేశానికి బీఆర్ఎస్ పార్టీతో నాయకత్వ భరోసా ఇచ్చేందుకు సీఎం కేసీఆర్ శ్రీకారం చుడుతున్నారన్నారు. నేడు దేశ యావత్తు ప్రజలు సీఎం కేసీఆర్ నాయకత్వంలో నడిచేందుకు సిద్ధమయ్యారన్నారు. 14 ఏండ్ల పాటు తెలంగాణ కోసం పోరాడిన సీఎం కేసీఆర్ మరోసారి దేశం కోసం వేస్తున్న ముందడుగుకు జనం నీరాజనాలు పడుతున్నారన్నారు. పట్టణం మొత్తం గులాబీమయంగా మారింది. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నియోజకవర్గం నుండి గ్రామ గ్రామాన భారీగా కార్యకర్తలు తరలి వెళ్లారు. పార్టీ శ్రేణులతో కలిసి ప్రయాణించిన ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్య యాదవ్‌తో పాటు సైదిరెడ్డిలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తదితర పాల్గొన్నారు.

జంతు రవాణా నిబంధనలను పాటించాలి

- జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు

నవతెలంగాణ-కోదాడరూరల్



పశువులను, ఇతర జంతువులు, పక్షులు రవాణ చేసేటప్పుడు తప్పనిసరిగా జంతు రవాణా నిబంధనలను పాటించాలని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో జిల్లా పశువైద్య పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య, గర్భ కోశ వ్యాధుల చికిత్స శిబిరాన్నీ ఆయన ప్రారంభించి మాట్లాడారు. జంతు హింస నివారణలో భాగంగా పౌరులు వీధులలో తిరిగే కుక్కలు, పిల్లులు, ఆవులు తదితర జంతువుల పట్ల కరుణతో వ్యవహరించాలన్నారు. వాటికి ఆహారం త్రాగునీరు అందించాలని, వాటిని హింసకు గురి చేయవద్దని సూచించారు. పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా రోగ నిరోధక టీకాలు వేయించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు. పాడి రైతులకు ఉచితంగా మందుల పంపిణీ చేశారు. చికిత్స శిబిరంలో 60 పశువులు గర్భ కోశ వ్యాధులకు చికిత్సలు చెయ్యడం జరిగిందని కాపు గల్లు పశు వైద్యాధికారి డాక్టర్ సురేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వీరారెడ్డి, నాగేంద్ర బాబు, పశు వైద్య సిబ్బంది సాయి, గోపాలమిత్రులు నాంచారయ్య, తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు సభ్యత్వ కార్డులు అందజేత



నవతెలంగాణ -నేరేడుచర్ల

మండలంలోని సోమవారం గ్రామానికి చెందిన సుమారు 40 మంది గౌడ సభ్యులకు జిల్లా ప్రోహిబేషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారిని కే.అనిత చేతుల మీదుగా బుధవారం నూతన గీత కార్మిక సభ్యత్వ కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో సోమవరం గ్రామ గౌడ సభ్యులు వల్లపుదాసు వెంకటేశ్వర్లు,పెండెం నాగరాజు, పెండెం వెంకన్న,పెండెం కృష్ణయ్య , పెండెం సైదులు,పెండెం అశోక్ , పెండెం అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ - అర్వపల్లి

మండలంలోని జాజిరెడ్డి గూడెం గ్రామ జెడ్పీహెచ్ఎస్ లో రెండో విడత కంటి వెలుగు కార్య క్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ఎంపీడీఓ విజయ, ఎంపీఓ సందీప్‌కుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ నర్సయ్య,కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్.చినపాక మణిరత్నం, సిహెచ్‌ఓ చరణ్, పంచాయతీ కార్యదర్శి నెహ్రూ, హెల్త్ అసిస్టెంట్‌లు వీరయ్య,సైదులు ఆప్టోమెట్రిస్ట్ వేణు పాల్గొన్నారు.



మెడికల్ మాఫియాను,ప్రయివేటు హాస్పిటల్లో దోపిడీని నివారించాలి

నవతెలంగాణ- సూర్యాపేటకలెక్టరేట్

సూర్యాపేట జిల్లాలో మెడికల్ మాఫియాను అరికట్టి, ప్రయివేటు హాస్పిటల్‌లో దోపిడీని నివారించి ఆర్ఎంపి , పిర్వోల ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేయాలని సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా పార్టీ జిల్లా కన్వీనర్ కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ప్రజా పంథా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో కోదాడ, తిరుమలగిరి, సూర్యాపేట, హుజూర్‌నగర్ పట్టణాలలో రోజురోజుకు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ప్రయివేటు హాస్పిటల్స్ దోపిడీకి అడ్డాలుగా మారి అర్హత ఉన్నా లేకున్నా ల్యాబ్ లను మెడికల్ షాపులను నడుపుతూ మెడికల్ మాఫియా దందా కొనసాగిస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మట్టిపల్లి అంజయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా కన్వీనర్ రామోజీ, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎర్ర అఖిల్ , పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు చంద్రకళ జయమ్మ, లక్ష్మి రాజేశ్వరి పద్మ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జ్యోతికి ప్రతిభా పురస్కారం

నవతెలంగాణ-సూర్యాపేట




జిల్లా కేంద్రానికి చెందిన తాటి జ్యోతికి మీడియా ప్రతిభా పురస్కారం అవార్డు లభించింది.ఈ నెల 16న హైదరాబాద్‌లోని శ్రీ త్యాగరాజ గానసభలో 16 ఏండ్లు జర్నలిస్ట్ రంగంలో పూర్తి చేసుకున్న వారికి జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డు ప్రధానోత్సవంలో తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త చేతుల మీదుగా జ్యోతి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న జ్యోతి వాక్యం సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు జర్నలిస్టులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

నత్తే నయం

- నిర్లక్ష్యంలో అధికారులు

నవతెలంగాణ -నూతనకల్



మండల కేంద్రంలో సుమారు రెండు కోట్ల వ్యయంతో పునర్నిర్మానం చేపడుతున్న రోడ్ల పనులు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా పనులు నత్త కన్న నెమ్మదిగా కొనసాగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. 600 మీటర్ల పొడుగునా నిర్మించే సీసీ రోడ్ల నిర్మాణ పనులు సగభాగం నిర్మాణం చేపట్టడానికి నెల రోజులు పడితే మరో సగభాగం నిర్మాణానికి ఇంకా ఎన్ని రోజులు పడుతుందో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు , సూర్యాపేట నుండి దంతాలపల్లికి వెళ్లే ప్రధాన రహదారి కావడంతో అటు వరంగల్ ఇటు ఖమ్మం కు వెళ్లే భారీ సిమెంటు మట్టి పత్తి, మిర్చి మార్కెట్లోకి వెళ్లే లారీలు భారీ వాహనాలు బస్సులు ఆటోలతో రద్దీగా వెళ్లే రోడ్డు నిర్మాణం ఆలస్యంతో ట్రాఫిక్ జామ అవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ప్రమాదాలు కూడా జరిగాయి .దీనికి తోడు రద్దీ వాహనాలతో దుమ్ము బాగా లేవడంతో దుకాణదారులు దుమ్ము ధూళితో అనారోగ్యానికి గురవుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు నిర్లక్ష్యంతో చేపట్టే గుత్తేదారు ఒక్క మిషను ఇద్దరు ముగ్గురు కార్మికులతోటి ఆలస్యంగా పనులు చేపడుతున్నారని వేదన వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు నిర్మాణ పనుల్లో పూర్తి చేయాలి
సీపీఐ(ఎం) నాయకులు బత్తుల జనార్దన్

మండల కేంద్రంలో నిత్యం రద్దీగా ఉండే ప్రదేశం కాబట్టి రోడ్డు నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలి. ప్రయాణికులకు, దుకాణదారులకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలి.

నిర్మాణ పనులు వేగతనం చేస్తాం
డీఈమహిపాల్ రెడ్డి

సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆలస్యం అవుతున్న విషయం నా దృష్టికి రాలేదు. వెంటనే నిర్మాణ పనులను వేగతనం చేస్తాం.

పాల సంఘం చైర్మన్‌గా రామ నరసయ్య



నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని శారజీపేట గ్రామంలో విజయ పాలశీతలీకరణ కేంద్రంలో ఎన్నికలు నిర్వహించగా బుధవారం నూతన చైర్మెన్‌గా చిరబోయిన రామ నర్సయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా పుట్టల కిష్టయ్య, కామెడీ ఉప్పలయ్య, శేఖర్, స్వరూప, స్వాములు, రవి తదితరులను ఎన్నుకున్నారు .అనంతరం ఆయన్ను శాలువాతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో మాజీ చైర్మెన్ బండ మహేందర్, నీరాటి సోమరాజు, సూపర్వైజర్ పుట్టల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు వాసాల మర్రిలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ -భువనగిరిరూరల్

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో నేడు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి ప్రారంభించనున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జున్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి భువనగిరి మున్సిపాలిటీలోని రెండోవాడు 17వ వార్డులో కంటి వెలుగు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నట్టు తెలిపారు. భువనగిరి మండలం బొల్లెపల్లి పీహెచ్‌సీలో జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మోత్కూరు మున్సిపాలిటీలో ఎమ్మెల్యే గాదరి కిషోర్, సంస్థ నారాయణపురంలో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, రామన్నపేటలో చిరుమర్రి లింగయ్య ప్రారంభించనున్నట్టు తెలిపారు.



మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

మానసికోల్లాసానికి ,శరీర దారుడ్యానికి క్రీడలు దోహదం చేస్తాయని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి అన్నారు.బుధవారం గుండ్లపల్లి దశరథ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గుట్టలో చేపట్టిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య ,మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్,కౌన్సిలర్లు గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ ,గౌలికర్ అరుణ రాజేష్ ,ముక్కెర్ల మల్లేష్ ,సీపీఐ జిల్లా నాయకులు బబ్బురి శ్రీధర్,బిఆర్ఎస్ నాయకులు సుడుగు శ్రీనివాస్ రెడ్డి ,పాండవుల భాస్కర్ ,నిర్వాహకులు శ్రీరామ్ ,గుండ్లపల్లి విక్రమ్ గౌడ్ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



నవతెలంగాణ-మోత్కూర్

రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య, ఆరోగ్య రంగంలో 2000 సంవత్సరం నుండి ప్రయివేటీ కరణ విధానాలు అమలు చేసి రెగ్యులర్ ఉద్యోగుల స్థానంలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, థర్డ్ పార్టీ, డైలీ వైజేస్ తదితర పేర్లతో సిబ్బంది నియమించారని, కనీస వేతనాలు, ఉదోగ భద్రత లేకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. 2005 లో నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ ద్వారా రెండో ఏఎన్ఎం, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులతో పాటు ఇతర కాంట్రాక్ట్ ఉద్యోగులను నియమించి వారిని రెగ్యులర్ చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, మల్టీ పర్పస్ హెల్త్ అసిసెంట్, స్టాఫ్ నర్సులు, డేటా ఎంట్రీ ఆపరేటర్, డ్రైవర్స్, స్వీపర్స్, సెక్యూరిటీ, వాచ్ మెన్స్, 102, 104,108, ఆరోగ్య శ్రీ, ఆయూష్ సిబ్బంది వైద్య, ఆరోగ్యశాఖలో సేవలందిస్తున్నారని, కోవిడ్ సమయంలో ప్రాణాలను ఫణంగా పెట్టి సేవలందించిన వారిని గుర్తించి రెగ్యులర్ చేయాలని కోరారు.

డబుల్ బెడ్‌రూం ఇండ్లు పంపిణీ చేయాలని వినతి

నవతెలంగాణ -ఆలేరుటౌన్



పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు పంపిణీచేయాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేశ్, మాటూరు జానమ్మ ,బొద్దుల విజయ, రాచకొండ కళ్యాణి, జంగా సరళ ,అలీమా బేగం, లక్ష్మి, పోలమ్మ, కనకమ్మ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగసభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఖమ్మం జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు ఆలేరు పట్టణం నుండి ఆ పార్టీ శ్రేణులు వాహనాలలో భారీగా తరలి వెళ్లారు. బహిరంగ సభకు తరలి వెళ్లిన వారిలో పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య, మాజీ జెడ్పీటీసీ బొట్ల పరమేశ్వర్, నార్మల్ డైరెక్టర్ దొంతిరి సోమిరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ మొగల్గాన్ మల్లేశం, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం,వర్కింగ్ ప్రెసిడెంట్ కుండె సంపత్, వార్డు కౌన్సిలర్ భేతి రాములు, రాయపురం నరసింహులు,పో రెడ్డి శ్రీనివాస్, కొలుపుల హరినాథ్, ఆడేపు బాలస్వామి, జూకంటి ఉప్పలయ్య, కూళ్ల వెంకటేష్, దాసి సంతోష్, పత్తి వెంకటేష్,చిమ్మి శివ మల్లు,కటకం మల్లేష్, పూల శ్రవణ్, మహేందర్, కటకం బాలరాజు తదితరులు ఉన్నారు.

అడ్డగూడూర్ : ఖమ్మంలో జరిగేబీఆర్ఎస్ ఆవిర్భావ బహిరంగ సభకు మండల కేంద్రంతో పాటు, వివిధ గ్రామాల నుండి లారీలు, డీసీఎంల లో తరలి వెళ్లిన పార్టీ శ్రేణులు , ప్రజా సంఘాలు, మేధావులు, కార్యకర్తలు , వేలాదిమంది తరలి వెళ్లారు.

బొమ్మలరామారం : ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభకు ఎంపీపీ సుధీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రం నుండి భారీ ఎత్తున మండల కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్‌కుశంగల సత్యనారాయణ, సర్పంచ్ లు మేడబోయిన గణేష్,నవీన్,బీరప్ప, నాయకులు,మచ్చ శ్రీనివాస్, బలరాం, ఈశ్వర్, ప్యాచ నాయక్, రాజు,నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షుడు కుక్కదూవు ఉపేందర్ ,తదితర నాయకులు పాల్గొన్నారు.



పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం

నవతెలంగాణ- రామన్నపేట



మండలంలోని కక్కిరేణి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం వేళల్లో స్టడీ అవర్స్ లో చిరుధాన్యాలతో కూడిన అల్పాహారంగా ఈ నెల 18 నుండి నెల రోజుల పాటు ఇచ్చేందుకు మదూరి నవీన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల బృందం, విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జి ఉపాధ్యాయులు జి. నరసింహ, యస్. శ్రీనివాస్ రెడ్డి, సియచ్. రాజన్ బాబు, భద్రయ్య, సైదులు, రమేష్, సామజిక కార్యకర్త వేముల సైదులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుంది



నవతెలంగాణ-చౌటుప్పల్

టీడీపీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎమ్‌డి.హన్నూబాయి తెలిపారు. పట్టణకేంద్రానికి చెందిన ఆ పార్టీ కార్యకర్త ఆరుట్ల యాదయ్య ఆర్థిక ఇబ్బందులు పడుతుండడంతో ఎన్‌టీఆర్ వర్ధంతి సందర్భంగా హన్నూబాయి యాదయ్య కుటుంబానికి రూ.50వేలు ఆర్థికసాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యకర్తలకు నిత్యం అండగా ఉండి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బడుగు లక్ష్మయ్య, బొంగు బాదుషా, నల్ల పర్వతాలు, గుమ్మడి అంజిరెడ్డి, సిలివేరు నర్సింహా, వహీద్, మారగోని అశోక్‌గౌడ్, చెరుకు అశోక్‌గౌడ్, కొయ్యడ నర్సింహా, గణేశ్, బిక్షపతి, ప్రభాకర్, నూనె వెంకటేశం, తడక కోటేశ్వర్, రంగయ్య, లింగస్వామి పాల్గొన్నారు.

పేదలందరికీ ఇండ్లు మంజూరు చేయాలి

- వ్యకాస రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య

నవతెలంగాణ-వలిగొండరూరల్



ఇండ్లు లేని పేదలందరికీ 120 గజాల ఇంటి స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూ.10 లక్షలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని టేకులసోమారం గ్రామంలోని ఎంఎంఎస్ ఫంక్షన్ హాల్లో ఆ సంఘం జిల్లా వర్క్ షాప్ జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రోజు రోజుకు పేదల సంఖ్య పెద్ద ఎత్తున పెరుగుతున్నదన్నారు. ఆకలి, దరిద్రం, పౌష్టికాహార లోపం, మహిళల్లో రక్తహీనత కొనసాగుతున్నదన్నారు. బీజేపీ అధికారంలో వచ్చినంక కుబేర్ల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందన్నారు. దేశ సంపద మొత్తం కూడా ఒక్క శాతంగా ఉన్న పెట్టుబడిదారుల దగ్గరికిపోయిందన్నారు. ఎనిమిదేండ్ల మోడీ పాలనలో అంబానీ, అదాని ఆస్తులు పెద్ద ఎత్తున పెరిగాయన్నారు. రోజు రోజుకు నిరుద్యోగం పెరిగి ఉద్యోగాలు లేక యువతీ యువకులు మరోపక్క రైతులకు గిట్టుబాటు ధరలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి ఉన్నదన్నారు. రోజుకు వ్యవసాయ కార్మికుల సంఖ్య దేశవ్యాప్తంగా పెరుగుతున్నది కానీ వారికి సరైన ఉపాధి లేదన్నారు. విద్య, వైద్యం పేదలు అందని పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ విద్య ,వైద్యానికి తగిన నిధులు కేటాయించి పేదలందరికీ ఉచిత విద్య, వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు, మిగులు భూములు, ఫారెస్ట్ భూములు, వివిధ రకాల భూములు ఉన్నాయని వాటిని భూమిలేని పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పేదలందరిని సమీకరించి ఆ భూముల మీద జెండాలు పాతి పంచుతామని హెచ్చరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ ఈ నెల 20 నుండి ఫిబ్రవరి 10 గ్రామ గ్రామాన వ్యవసాయ కార్మికుల జీవనస్థితిగతులను అధ్యయనం చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ, గంగాదేవి సైదులు,జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి, సల్లూరి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, గుంటోజి శ్రీనివాస్ చారి , కూకుట్ల చొక్కాకుమారి, మండల కార్యదర్శి కల్యూరి రామచంద్రం, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి, బొజ్జ బాలయ్య , కొండాపురం యాదగిరి,సిల్వెర్ ఎల్లయ్య,బొమ్మకంటి లక్ష్మీనారాయణ, మెతుకు అంజయ్య , బోయ యాదయ్య, పిట్ట రాములు, మానే సాలయ్య, బొల్లెపల్లి కిషన్,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వేముల నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు భీమనబోయిన జంగయ్య, రేపాక ముత్యాలు, మధ్యల శంకరయ్య, దండం నర్సిరెడ్డి, చేగురి నగేష్ తదితరులు పాల్గొన్నారు.



నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

బస్వాపూర్ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న బిఎన్ తిమ్మాపూర్ భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని పీఏసీఎస్ మాజీ చైర్మెన్ ఎడ్ల సత్తిరెడ్డి అన్నారు. రిజర్వాయర్ కట్టపై గ్రామస్తులు చేస్తున్న దీక్షలు బుధవారం 51 వ రోజుకు చేరుకున్నాయి . ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భూ నిర్వాసితులకు అందరికీ భూముల నష్టపరిహారం ఒకేసారి చెల్లించాలని, గ్రామంలో ఉన్న అందరికీ ప్యాకేజీ అందించి, హుస్నాబాద్‌లో ఏర్పాటు అవుతున్న ప్లాట్లు త్వరగా కేటాయించి ఇల్లు నిర్మించుకోవడానికి అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జూపల్లి దేవేందర్, ఎండి షాబీర్, ఉడుత మహేందర్, ఎండి బాబా, జిన్న నర్సింహ, గంగాదేవి కిష్టయ్య, జూపల్లి శ్రీనివాస్, బోనాల రాములు, జిన్న రత్నయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

బెంచీలు ఏర్పాటు

నవతెలంగాణ- ఆలేరురూరల్



ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పడాల శ్రీనివాస్ ప్రజల సౌకర్యార్థం కోసం బెంచీలను బుధవారం ఏర్పాటు చేశారు. గ్రామం లో పలువురు బెంచీల ఏర్పాటు చేయడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొలనుపాక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ- అడ్డగూడూరు

మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు భువనగిరి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కుంబం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో లక్ష్మీదేవికాల్వ గ్రామ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వల్లంభట్ల రవిందర్ రావు ,ఉపసర్పంచ్ కన్నెబోయిన గంగరాజు ఆధ్వర్యంలో చేరారు. చేరిన వారిలో బీఆర్ఎస్ నాయకులు నిమ్మల పెద్ద వీరయ్య, నిమ్మల భద్రయ్య ,నిమ్మల చినవీరయ్య ,బండి సోమయ్య ,కన్నెబోయిన రాజు ఉన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల బిసిసెల్ అధ్యక్షుడు బండి మధు ,సీనియర్ నాయకులు బొమ్మగాని లక్ష్మయ్య,కంబాల వీరయ్య , ,ఒంగూరి సోమయ్య, కంబాల వీరయ్య,బండి యాదగిరి, యాదగిరి జంపి ,కంబాల నాగమల్లు ఎస్ఎంసి చైర్మెన్ బండి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

భూ వివరాలు అందించండి

నవతెలంగాణ -బొమ్మలరామరం

ప్రభుత్వ భూములు అన్యాయక్రాంతమవుతున్నాయని సర్వేనెంబర్లతో సహా భూ వివరాలను అందించాలని ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి బుధవారం తహసీల్దార్ పద్మసుందర్‌కి వినతి పత్రం అందజేశారు. డిసెంబర్‌౧న జరిగిన సర్వసభ్య సమావేశంలో అన్ని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు రెవిన్యూ శాఖ పనితీరుపై చర్చించారని అందుకుగాను, మండలంలోని అన్ని గ్రామాల సర్వే నెంబర్లతో సహా భూముల వివరాలు అందించాలని కోరారు. భూములు అన్యాయ క్రాంతం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని తెలిపారు.



నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ -ఆలేరుటౌన్

పట్టణంలోని 7వ వార్డులో బొప్పిడి యాదగిరి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురికాగా బుధశారం సంఘమిత్ర సేవా సమితి అధ్యక్షులు బోట్ల సంపత్ న వ ా కా ం ం తో పరామర్శించారు. రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను , బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కంతుల శంకర్, వడ్డేమాన్ కిషన్, పంపరి లక్ష్మీనారాయణ, కమిటీకారి కృష్ణ, కుళ్ళ సిద్ధులు, గుండు మధుసూదన్, ఎగ్గిడి బాలరాజు ,తదితరులు పాల్గొన్నారు.



రైతులకిచ్చిన హామీలను మోడీ ప్రభుత్వం నెరవేర్చాలి

- 26న నిర్వహించే ట్రాక్టర్ ర్యాలీ జయప్రదం చేయండి
- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి

నవతెలంగాణ -రామన్నపేట



కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామిలు అమలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని సిరిపురం గ్రామంలో రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం తీసుకువచ్చిన నూతన వ్యవసాయ చట్టాలపై రైతాంగ పోరాటానికి దిగివచ్చి రైతులకు ఇచ్చిన హామిలు అమలు చేయడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. చట్టాలను అమలు చేయబోమని హామి ఇచ్చి అనధికారికంగా చర్యలకు పూనుకుంటున్నారని విమర్శించారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర కోసం పార్లమెంటులో చట్టం చేయాలన్నారు. విద్యుత్ సంస్కరణ చట్టంతో రైతుల బావిమోటార్లకు మీటర్లు వస్తాయన్నారు. సబ్సిడీ విద్యుత్ ఎత్తివేసేందుకు కుట్రపన్నుతున్నారని ఆయన ఆరోపించారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి, మరణించిన రైతు కుటుంబాలను ఆదుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబించే రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జనవరి 26 న దేశవ్యాప్తంగా రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ట్రాక్టర్ల నిరసన ర్యాలీలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని వేంటనే సవరించాలని ఆయన కోరారు. రైతు బీమాకు 70 సంవత్సరాలకు పెంచాలి. రైతు బంధు అందరికీ సకాలంలో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బల్గూరి అంజయ్య, సిపిఐ(ఎం) పార్టీ శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, అంబటి సురేందర్ రెడ్డి, దోమలపల్లి నరసింహ, కందుల మధుసూదన్ రెడ్డి, ఏళ్ల సంతోష్ రెడ్డి, కూనూరు గణేష్, దాడి సుభాష్ రెడ్డి, బల్గూరి నరసింహ, మోటే స్వామి, కునూరు రాము, కందుల అంజిరెడ్డి పాల్గొన్నారు.

తెలుగు జాతి గౌరవాన్ని పెంచిన ఎన్టీఆర్

నవతెలంగాణ -రామన్నపేట

తెలుగుజాతి గౌవవాన్ని ప్రపంచ వ్యాప్తం చేసినగొప్ప నాయకుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహ, రైతుసంఘం అధ్యక్షులు తాళ్లపల్లి సత్తిరెడ్డి అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరెండెంట్ వీరన్న, మండల పార్టీ అధ్యక్షులు నీల యాదయ్య, పద్మరెడ్డి, సిరిపురం మాజీ సర్పంచ్ రాపోలు నిర్మల, రాపోలు నర్సింహ, రాపోలు బలరామ్, తెలుగు యువత మండల అధ్యక్షులు మీర్జాఫజల్ బేగ్, టి ఎస్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి గణేష్, తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : పట్టణకేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో బుధవారం ఆ పార్టీ మండలకమిటీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 27వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎమ్‌డి.హన్నూబాయి, నాయకులు ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళ, ముస్లిమ్ మైనార్టీ వర్గాలకు రాజ్యాధికారం కల్పించిన ఘనత ఎన్‌టీఆర్‌కే దక్కిందన్నారు. ఎన్‌టీఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బడుగు లక్ష్మయ్య, బొంగు బాదుషాగౌడ్, గుమ్మడి అంజిరెడ్డి, నల్ల పర్వతాలుయాదవ్, సిలివేరు నర్సింహా, మారగోని అశోక్‌గౌడ్, ఎస్‌డి.వహీద్, పోలోజు గోవిందాచారి, వర్కాల వెంకటేశం, కొయ్యడ నర్సింహా, చెరుకు అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.



ఆలేరుటౌన్ : తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు అని టీడీపీ పార్లమెంటు కన్వీనర్ కుందారపు కృష్ణమాచారి, మండల కన్వీనర్ మల్ రెడ్డి సాంబి రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం టీడీపీ వ్యవస్థాపకుడు,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి సందర్భంగా ఆ పార్టీ మండల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రైల్వే గేట్ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మన్నే సంజీవరావు, జనగామ నియోజకవర్గం ఇన్చార్జ్ రామిని హరీష్ , పట్టణ పార్టీ అధ్యక్షుడు రాచర్ల నర్సింహులు, ప్రధాన కార్యదర్శి వడ్డేమాన్ వెంకటేష్, టీఎన్ఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు భోగ సంతోస్, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 27వ.వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక బాబు జగ్ జీవన్ రామ్ చౌరస్తా లో అయన చిత్ర పటానికి ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ గుప్త పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎలిమినేటి మాధవరెడ్డి జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి రోగులకు పండ్లు,బ్రెడ్ లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు దూసరి చంద్రశేఖర్ గౌడ్, బచ్చు బాలప్రభు,రత్నపురం నర్సిహ్మ,ఎలిమినేట్ సుధాకర్ రెడ్డి,నాయిని విద్యాసాగర్,మాటురి అంజనేయులు,ఇటుకల స్వామి, మాటూరి శ్రీనివాస్,తోట నర్సింగ్ రావు,మార్క్,దాసరి కృష్ణ,సిద్దెంకి శ్రీనివాస్, కోటేష్,ఉదరి శ్రీశైలం పాల్గొన్నారు.





యువత స్వశక్తితో ఆర్థిక వృద్ధి సాధించాలి

నవతెలంగాణ-నకిరేకల్

యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వశక్తితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పాలెం గ్రామంలో వార్డు సభ్యులు ఎలిజాల నాగరాజు ఏర్పాటు చేసిన శ్రీ కుర్మగిరి సుందర లక్ష్మీనరసింహస్వామి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి మాట్లాడారు. అనంతరం నాగరాజుకు రూ. పదివేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చామల శ్రీనివాస్, టీపీసీసీ ప్రతినిధి సుంకర బోయిన నరసింహ, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, యాస కరుణాకర్ రెడ్డి, బ్రహ్మదేవర రమేష్, బొప్పని యాదగిరి, ఆవుల వేణు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి బిల్లులు మంజూరు చేయాలి

నవతెలంగాణ-వేములపల్లి

మరుగుదొడ్ల నిర్మాణానికి తక్షణమే బిల్లులు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పాదురు శశిధర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మరుగుదొడ్ల బిల్లులు మంజూరు కానీ లబ్ధిదారులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాలను 100శాతం స్వచ్ఛత పరిశుభ్రత సాధన కోసం ఉపాధి హామీ పథకంలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టిందన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి 16,000 చెల్లిస్తామని చెప్పి నేటి వరకు చెల్లించ లేదన్నారు. లబ్ధిదారులు సుమారు 20 వేలరూపాయలు అప్పు తెచ్చి మరుగుదొడ్లు నిర్మించినప్పటికీ బిల్లులు మంజూరు కావడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు బిల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రొండి శ్రీను, కోడి రెక్కవెంకన్న, రెమిడాల బిక్షం ,విష్ణు, బొంగర్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కావ్య కుటుంబాన్ని ఆదుకోవాలని ఆర్డీఓకు వినతి

నవతెలంగాణ-దేవరకొండ

పీఏ పల్లి మండల పరిధిలో జరిగిన సంఘటనలో మృతి చెందిన బాలిక కుటుంబాన్ని ఆదుకోవాలని ఆలిండియా సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీఓ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ అయుబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈఘటనలో నిందితులైన ముగ్గురుపైన ప్రభుత్వ పరంగా చర్య తీసుకుని, చట్టప్రకారం త్వరితగతిన శిక్ష విధించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నిరుపేద కుటుంబంమైన బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా రూ. 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇవ్వాలని ఆలిండియా సమత సైనిక్ సంఘం పక్షాన డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఆ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఏకుల సురేష్, అందుకుల లక్ష్మీనారాయణ, గోపాల్, పరమేష్, సాయి, అంబేద్కర్ ,తదితరులున్నారు.

నేడు కలెక్టరేట్ ముట్టడి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పోలీసు నియమకాల్లో జరిగిన అవకతవకలపై విభజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించే కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని నల్లగొండ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు పిలుపునిచ్చారు. బుధవారం నల్గొండలోని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయన యువజన కాంగ్రెస్ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ హైకోర్టు తీర్పు ప్రకారం మల్టిపుల్ ప్రశ్నలకు 7 మార్కులు కలిపి మెయిన్స్‌కు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రన్నింగ్ అర్హత పొంది లాంగ్ జంప్‌లో అనర్హులైన వారిని కూడా మెయిన్స్‌కు అనుమతి ఇవ్వాలని కోరారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులు మామిడి కార్తీక్, పట్టణ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి తబ్రేజ్, మర్రి దేవేందర్ యాదవ్, నవీన్, రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చండూర్, గట్టుప్పల్ మండలాల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చండూర్





సీపీఐ(ఎం) చండూర్, గట్టుప్పల్ మండలాల మండల నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చండూర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన మండల కార్యదర్శిగా మెగుదాల వెంకటేష్, సహాయ కార్యదర్శిగా జేరిపోతుల ధనంజయగౌడ్, గట్టుపల్ మండల కేంద్రానికి చెందిన సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా కర్నాటి మల్లేశం, 13 మంది సభ్యులతో ఏకగ్రీవంగా ఇటీవల గట్టుప్పలలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఎన్నికయ్యారు. ఈ జనరల్ బాడీ సమావేశాలలో చండూర్, గట్టుప్పల మండలాల అభివృద్ధి కోసం పలు తీర్మానాలు చేశారు.

బీటీ రోడ్డును వెంటనే వేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

తిరుమలగిరి సాగర్ మండలంలోని మూలతండా నుంచి పైలాన్ సాగర్ వరకు బీటీ రోడ్డును వెంటనే వేయాలని తెలంగాణ గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి మునావత్ హరినాయక్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మూలతండ నుంచి సాగర్ పైలాన్ వరకు వెళ్లే రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతం నుంచి వెళ్లే వాహనదారులకు రోడ్డు సరైన సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రమాదాలను ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి రోడ్డు పనులను ప్రారంభించాలని కోరారు. లేని పక్షంలో స్థానిక ప్రజల తోటి కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం మండల నాయకులు అంగోతు ఈశ్వర్ నాయక్, రమావత్ శ్రీకాంత్‌నాయక్, నేనవత్ దాశ్రు, నేనవాట్ స్వామి, అంగోతు భోజ్య, అంగోతు సకృ, మునవత్ సుమన్, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభకు తరలిన బీఆర్ఎస్ కార్యకర్తలు



నవతెలంగాణ-నల్లగొండ

ఖమ్మంలో నిర్వహించే బీఆర్ఎస్ మొదటి భారీ బహిరంగ సభకి బుధవారం జిల్లా కేంద్రం నుండి ఆ పార్టీ నల్లగొండ టౌన్ ప్రెసిడెంట్, ఆర్కే ఎస్ ఫౌండేషన్ చైర్మెన్, 8 వార్డ్ కౌన్సిలర్ పిల్లి రామరాజు ఆధ్వర్యంలో నల్లగొండ నియోజకవర్గం నుండి దాదాపు 15 బస్సులు, 50 కార్లల్లో పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో కూతురు జానారెడ్డి, నక్క వెంకటేశం, బుచ్చుల నాగరాజు గౌడ్, విక్రమ్‌రెడ్డి, మెండు విద్యాసాగర్ రెడ్డి, పిల్లి కోటేష్, జక్కల సంపత్, బొడ్డుపల్లి రవి, మేకల రవి, మండలి పరమేష్, ఆవుల జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : ఖమ్మంలో జరుగుతున్న బీఆర్ఎస్ ఆవిర్భావ తొలి భారీ బహిరంగ సభకు బుధవారం మర్రిగూడ మండలం నుండి ఆ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. సభకు వెళ్లిన



వారిలో జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, దళిత బంధు జిల్లా డైరెక్టర్ లపంగి నరసింహ, మండల జిల్లా నాయకులు,



పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

నకిరేకల్ : ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు నకిరేకల్ నియోజకవర్గ నుండి వెళ్తున్న వాహనాలను ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాయక్, ఎమ్మెల్యేలు పైల శేఖర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్‌టీఆర్ వర్ధంతి

నవతెలంగాణ-వేములపల్లి



మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు చిరస్మరణీయుడని టీడీపీ జిల్లా కన్వీనర్ నెల్లూరి దుర్గాప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన 27వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కాసుల సత్యం, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి జడ రాములుయాదవ్, పార్లమెంట్ మైనార్టీ సెల్ కన్వీనర్ ఎండీ. జానీ మియా తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : తెలుగు ప్రజలు ఉన్నంతకాలం వారి హృదయంలో నందమూరి తారక రామారావుది సుస్థిర స్థానమని తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఎల్‌వీ. యాదవ్, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కసిరెడ్డి శేఖర్ రెడ్డిలు అన్నారు. టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 27వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా బుధవారం నల్లగొండ పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆకునూరి సత్యనారాయణ, బొంత రమేష్, బక్కతోళ్ల ఇస్తారి, విజయకుమార్, గుండు వెంకటేశ్వర్లు, రఫిక్, పాలడుగు నాగరాజు, గోగు నాగరాజు, తేలు రవి, జంపాల చంద్రశేఖర్, సిద్ధిక్, దోటి సైదులు, వనమా మనోహర్, కంచనపల్లి క్రాంతి, దాడి మధుసూదన్త రెడ్డి, కారింగు అంజయ్య, పెరిక యాదయ్య, స్వరాజ్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిసాగర్ : మండలంలోని నాయకుని తండాలో నందమూరి ఫ్యాన్స్ అసోసియన్ ప్రెసిడెంట్, టీడీపీ గ్రామ అధ్యక్షులు సపావట్ రంగా చౌహాన్, యడవల్లి టైగర్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు నందమూరి తారక రామారావు 27 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అభిమాని మేరావత్ ముని నాయక్ మాట్లాడుతూ తెలుగు గడ్డకే పేరు తెచ్చిన ఘనుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మేరావత్ బిచ్చ నాయక్, మేరావత్ సేవా నాయక్, రాజ్యముని, హనుమ ముని, హత్తి, లక్ష్ముడు, రంగా, నాగ, బిక్న ముని, శ్రీరాం, రంగసాయి, బురో, నాగు, శివా, పండు, తదితరులు పాల్గొన్నారు.

లైంగికదాడి నిందితులను ఉరితీయాలి

నవతెలంగాణ-కొండమల్లెపల్లి



అభం శుభం తెలియని బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన కామాంధులను ఉరితీయాలని గుర్రంపోడు మండలం మైలాపురం గ్రామస్తులు బుధవారం మైలాపురం స్టేజి వద్ద రహదారిపై గంటకు పైగా ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మైలాపురం గ్రామానికి చెందిన బొంత యాదగిరి నాగమ్మ దంపతుల కుమార్తె బొంత కావ్య వయసు 17 హైదరాబాదులో పదవ తరగతి చదువుతుంది. తల్లి తండ్రి హైదరాబాదులో కూలి పని కోసం వలస వెళ్లగా సంక్రాంతి పండుగకు కావ్య అమ్మమ్మ గారి గ్రామమైన పీఏ పల్లి మండలం వడ్డే గూడ గ్రామానికి పండుగకు రావడంతో తిరుగు ప్రయాణం కోసం హైదరాబాద్‌కు వెళ్లేందుకు సిద్ధమై ఉండడంతో అదే గ్రామానికి చెందిన దిలీప్, శివలు కారులో అంగడిపేటకు వెళుండగా వీరు కావ్యకు దగ్గర బంధువులు కావడంతో అమ్మమ్మ కావ్యను కొద్దిగా కారులో తీసుకువెళ్లి బస్సు ఎక్కియమని చెప్పడంతో అలాగే బస్సు ఎక్కిస్తామని చెప్పి కావ్యకు మాయమాటలు చెప్పి అంగడిపేట స్టేజి వద్ద ఉన్న దిలీప్, శివల బట్టల షాప్‌లోకి కావ్యాను తీసుకువెళ్లి అక్కడ ఓ గదిలో అత్యాచారం చేసి హత్య చేశారు. ఈ సంఘటనకు పాల్పడిన కామాంధులను చట్టపరంగా కఠిన శిక్షలు విధించి వారిని ఉరితీయాలని బీజేపీ, సీపీఐ(ఎం) కార్మిక సంఘం నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, మహిళా సంఘం నాయకురాలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. విషయం తెలుసుకున్న దేవరకొండ డీఎస్పీ నాగేశ్వరరావు వచ్చి అత్యాచారానికి పాల్పడిన కామాంధులకు కఠిన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుంటామని నచ్చజెప్పడంతో ధర్నా విరమించారు. ఈ ధర్నా కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకురాలు బిజెపి, బీఎస్పీ ఎమ్మార్పీఎస్, వివిధ కార్మిక సంఘం నాయకులు, గ్రామస్తులు బొంత యాదగిరి కుమార్, శ్రీశైలం, ఆంజనేయులు, శ్రీకాంత్ , నాగమ్మ, లావణ్య, సుజాత, వెంకటమ్మ, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలానికి ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ-నాగారం

మండల కేంద్రంలో గురువారం తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు మండల ఎంపీడీవో జీ. శోభారాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు, అధికారులకు పిలుపునిచ్చారు.

నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-పెద్దవూర

అంగడిపేట లైంగికదాడి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీసీ యువజన సంఘం జిల్లా అధికార ప్రతినిధి బొడ్డు వెంకట్, బీసీ విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు జోగు రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థి దివ్యను క్రూరంగా మృగాళ్లు హింసించి అత్యాచారం చేయడం సభ్య సమాజం తల దించుకునేలా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. మహిళ చట్టాలు ప్రత్యేకంగా అమలుచేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై వున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు ఈద వెంకటేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు కంభంపాటి రవి, పిడిగం రామకృష్ణ, వెంకటేశ్వర్లు, ఈద వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

21న తొలిదశ ఉద్యమకారుల సమావేశం

నవతెలంగాణ-నకిరేకల్

1969 తొలిదశ తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్రస్థాయి సమావేశం ఈ నెల 21న హైదరాబాదులోని రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు తొలిదశ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు పోతుల మల్లయ్య, ఉపాధ్యక్షులు బండారు వీరయ్య తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ సమావేశానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి తొలి దశ ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తొలిదశ ఉద్యమకారులు తెడ్ల లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ -నూతనకల్

పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బత్తుల జానకి ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. బుధవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాణాల సుదర్శన్ రెడ్డి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆమె కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల నాగమల్లు, సైదులు ,బత్తుల మల్లయ్య ,తదితరులు పాల్గొన్నారు.

బోర్ మోటారు ఏర్పాటు

నవతెలంగాణ- చండూర్

కస్తూరి ఫౌండేషన్ సహకారంతో మండలంలోని ఇడికూడ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థుల కోసం బుధవారం బోర్ మోటార్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరి ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లి యాదగిరి, పాఠశాల టీచర్ పిందోట నరేష్, గ్రామ యువకులు పంతంగి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.